



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శనివారం | 11 | అక్టోబర్ | 2025 | పేజీలు : 22


# నైరాశ్యం....

ఎంత పనాయే!

ఎన్నికలలు కల్ల లాయే!

దావతులు మీదపడే

అంతర్మథనంలో ఆశావహులు

**సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, అక్టోబర్ 10, మేజర్ న్యూస్:** స్థానిక సంస్థల ఎన్నికలకు హైకోర్టు బ్రేక్ వేసిన నేపథ్యంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆశావహుల్లో తీవ్ర నైరాశ్యం నెలకొంది. ఎన్నికల తేది .. ఫలితాల ముహూర్తం సైతం ఫిక్స్ కావడంతో ఆశావహులు పోటీ చేసేందుకు ఆశ పడ్డారు. ఇంతలోనే దసరా పండుగ రావడంతో గత పది రోజులు పల్లెల్లో దావత్ లు జోరందుకున్నాయి. మందు , విందులకు ఆశావహులు చేతి చమురు భారీగానే వదిలింది. ఎన్నికలు నిలిచి పోవడంతో ఇన్ని రోజులు ఇచ్చిన దావత్ లన్ని దండగాయే అని ఆశావహులు మదన పడుతున్నారు. రిజర్వేషన్లు ఒక వేళ మారితే పరిస్థితి ఏంటని వాపోతున్నారు. ఎన్నికల ముందు కుల సంఘాలను , యువకులను కలుస్తూ మందు, విందులు ఏర్పాటు చేశారు. గత పది రోజులుగా చేసిన దావత్ ల ఖర్చులు తడపి మోపెడయ్యాయి. మందు, చికెన్ , మటన్ తో మిగతా 2లో..

---

# ప్రమాదకరంగా విద్యుత్ మేయిన్ వైర్లు

నిలబడితే చేతులకు తాకే విధంగా వేలాడుతున్న విద్యుత్ మెయిన్ వైర్లు

చెట్టును ఆనుకొని కొమ్మల కింద నుండి పోతున్న విద్యుత్ మెయిన్ వైర్లు

చిన్నపిల్లలకు సైతం పట్టుకుంటే అందే విధంగా ఉన్న చెట్టు కొమ్మలు

ఏమి పట్టనట్టుగా ఉన్న మున్సిపల్ మరియు విద్యుత్ శాఖ అధికారులు



4 లో

# పాలన తెలియని లిల్లీపుట్ సీఎం రేవంత్ రెడ్డి

420 హామీల్లాగానే 42 శాతం రిజర్వేషన్ ల డ్రామా

ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను

తట్టుకోలేక కొత్త డ్రామాకు తెరలేపిన కాంగ్రెస్

రాష్ట్రంలో కనీసం ఇద్దరు మంత్రులు కలిసి తిరిగే పరిస్థితి లేదు

ఎవరి కుర్చీ ఎవరు లాక్కుంటారనే భయంతో మంత్రులు ఉన్నారు

ఆర్టీసీని సైతం ప్రైవేటీకరణ చేసే కుట్ర జరుగుతుంది

మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**హనుమకొండ సూర్య ప్రతినిధి ,అక్టోబర్ 10, మేజర్ న్యూస్:** కాంగ్రెస్ 420 హమీల్లాగానే 42 శాతం బిసి రిజర్వేషన్లు ఒక డ్రామా అని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. శుక్రవారం హనుమకొండ రాంనగర్ లోని ఎర్రబెల్లి స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ లిల్లీపుట్ ముఖ్యమంత్రికి పాలన తెలియదని, అసలు అవగాహన లేదని, మంత్రులు కూడా అట్లనే ఉన్నారని అన్నారు. కోర్టును గౌరవించకుండా పొద్దుగాల నామినేషన్లు తీసుకొని సాయంత్రం నవ్వుల పాలయ్యే పరిస్థితి ఈ ప్రభుత్వానిదని, పొద్దుగాల లేస్తే కేసీఆర్‌ను తిట్టుడు, దేవుళ్ళ మీద ఒట్టు పెట్టుడు తప్ప ఈ మిగతా 2లో..

---

నేడు ప్రధాన మంత్రి చేతుల మీదుగా ప్రధాన మంత్రి

# ధన్-ధాన్య కృషి యోజన ప్రారంభం

జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



3 లో

# నైరాశ్యం....

మొదటి పేజీ తరువాయి..

విందు రాజకీయాలు నడిపారు. దసరా పండుగ నేపథ్యంలో దూరుప్రాంతాల్లోని వారు సైతం సొంతూరికి రావడంతో వారికి ఓటు హక్కు ఉందని తెలిసి రాచ మర్యాదలు చేశారు. పది రోజులు గా అన్ని ఊర్ల లోనూ స్థానిక సంస్థల ఎన్నికల ముందు, విందులకు ఆశావహుల చేతి చమురు భారీగానే వదిలిందనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. ఇంత చేసి నామినేషన్ పత్రాలు సిద్ధం చేసుకొని ముహూర్తం కోసం చూస్తుండగా హైకోర్టు గురువారం ఎన్నికల పై స్టే విధించడంతో ఆశావహుల గుండెల్లో బండ పడినట్లు అయింది. ఇన్ని రోజులు ఇచ్చిన దావత్ లన్ని దండగాయే .. మల్లా ఎన్నికలు తరువాయి వచ్చే సరికి మళ్ల ఖర్చులు తప్పవని బాధపడుతున్నారు. ఎంత పనాయే అంటూ లోలోప మదన పడుతున్నారు.

### ఎన్నికలలు కల్లలాయే...

హైకోర్టు స్టే విధించడంతో ఆశావహుల ఆశలన్ని ఆవిరాయ్యాయి. వైకుంఠ పాళీలో పెద్ద పాము మింగినట్లు ఎన్నికలలు కల్లలయ్యాయి. మళ్లీ ఆట మొదటికొచ్చినట్లయిందని వాపోతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే వ్యక్తి నామినేషన్ ను ప్రతిపాదించే వ్యక్తులను , బలపరిచే వారు ఎలాంటి పన్ను బకాయిలుఉండొద్దు. బకాయిలుంటే నామినేషన్ తిరస్కరణ కు గురువుతంది. ఈ క్రమంలో ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్థులే ముందు చూపుతో నామినేషన్ పత్రంలో ప్రతిపాదించే వ్యక్తి , బలపరిచే వ్యక్తుల ఇంటి , నల్లా పన్నులను చెల్లించి రశీదు పొందారు. అభ్యర్థులంతా ఒక్కొక్కరు మరో ఇద్దరి బకాయిలు క్లియర్ చేశారు. ఇంతలోనే ఎన్నికల పై స్టే రావడంతో వారు అవాక్కు అవుతున్నారు. రిజర్వేషన్ మారితే పరిస్థితి ఎంటని మదన పడుతున్నారు. అన్నింటికి మించి ఇంట్లో ఈ రాజకీయలు వద్దు అని ముందు నుంచే చెబుతున్నా ఇంటి ఆవిడ ముందు ఎన్నికల దావత్ ల ఖర్చు ల లొల్లి తలనొప్పిగా మారింది.

## ప్రమాదకరంగా విద్యుత్ మేయిన్ వైర్లు



నర్సంపేట, అక్టోబర్ 10 మేజర్ న్యూస్ సూర్య : వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలోని రాంనగర్ కాలనీలో విద్యుత్ వైర్లు ప్రమాదకరంగా మారాయి .ఒక విద్యుత్ పోల్ నుండి మరొక విద్యుత్ పోరుకు మధ్య దూరం ఎక్కువగా ఉండడంతో పాటు ఆ రెండింటి మధ్యలో ఒక చెట్టు వైర్లను అనుకుంటూ పెరగడం వలన ఆ చెట్టు కొమ్మలు ఆ వైర్లను కిందికి లాగి పట్టే విధంగా కొమ్మలు పెరగడంతో కరెంటు వైర్లు మరింత కిందికి వచ్చి సామాన్య మానవులు నడిస్తే చేతులకు తాకే విధంగా ఉన్నాయి .అదే కాకుండా ఆ చెట్టు కొమ్మలు చిన్నపిల్లలకు సైతం పట్టుకుంటే అందేలాగా కిందికి వేలాడుతుండడం గమనార్హం. విద్యుత్ అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడంలేదని విద్యుత్ శాఖకు కరెంటు బిల్లుల పై ఉన్న శ్రద్ధ సామాన్య మానవుడి భద్రతపై లేదు అని మండిపడుతున్నారు. వీరు ఇలాగే అలసత్వం వహిస్తే ప్రాణాలకే ప్రమాదం ఉంది . విద్యుత్ మరియు మున్సిపల్ శాఖలు కలిసి చెట్టును కొట్టేసి మరోక నూతన విద్యుత్ పోలు ను వేపించి ఈ సమస్యకు పరిష్కారం చూపించవలసిందిగా స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.



# పాలన తెలియని లిల్లీపుట్ సీఎం రేవంత్ రెడ్డి



మొదటి పేజీ తరువాయి..

లిల్లీపుట్ ముఖ్యమంత్రికి ఏం తెలియదని పేర్కొన్నారు. ఆయన మాటలు గతంలో ప్రజలు నమ్మారు కాని కోర్టులు నమ్మలేదు కాబట్టే హైకోర్టు గూబగూయ్యిమనిపించిందన్నారు.రాష్ట్రంలో కనీసం ఇద్దరు మంత్రులు కలిసి తిరిగే పరిస్థితి లేదని, ఎవరి కుర్చీ ఎవరు లాక్కుంటారనే భయంతో ఉన్నారని, ఏ ఒక్క మంత్రి కూడా నియోజకవర్గంలో తిరగడం లేదన్నారు. ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను తట్టుకోలేక కొత్త డ్రామాకి తెరలేపి, స్థానిక ఎన్నికలు నిర్వహించలేకనే ఏదో కోర్టు ఆపిందని, తాము బిసిల కోసం అన్ని చేశాం అని చెప్పుకోవాలని కాంగ్రెస్ కుట్ర పన్నిందన్నారు. 55 ఏండ్లు కాంగ్రెస్ కేంద్రంలో అధికారంలో ఉండి బిసిల గురించి ఎందుకు పట్టించుకోలేదు అని ప్రశ్నించారు. తూతూ మంత్రంగా జివో ఇచ్చి ఎన్నికలు నిర్వహించలేకనే ఇదంతా డ్రామా అని పేర్కొన్నారు. నిజంగా బిసిల పట్ల ప్రేమ ఉంటే రిజర్వేషన్లపై కేంద్రంతో కొట్లాడండి. దానికి మేమంతా కలిసి వస్తామన్నారు. ఈ ప్రభుత్వం 22 నెలలు అయిందని, అధికారంలోకి వచ్చి బిసిలకి ఏం చేశారని, బిసి బంధు బందు పెట్టింది, చేప పిల్లల పంపిణీ బందు పెట్టింది, నాయి బ్రాహ్మణ, రజకుల ఉచిత విద్యుత్ బకాయిలు పెండింగ్లో పెట్టింది, గొల్లకురుమలకు గొర్రెలు బందు పెట్టి ఇంకా ఏదో బిసిల మీద ప్రేమ ఉన్నట్లు నటిస్తున్నారని అన్నారు.అసలు రాష్ట్రాలకి రిజర్వేషన్ల అధికారం ఇవ్వడం నేరం అడుగితే జైల్లో పెట్టాలన్న రేవంత్రెడ్డిని మరి ఇప్పుడు ఏ జైల్లో పెట్టాలని, 42 శాతం బిల్లు గవర్నర్ ఆమోదం పొందకుండా ఎన్నికలకు పోవటమే ఒక తెలివి తక్కువ పని అన్నారు. రిజర్వేషన్ ప్రక్రియ సరిగా అమలుకాకనే బిహార్ లో ఎన్నికలు ఆగిపోయాయని, మహరాష్ట్రలో ఎన్నికలు జరిగినా 18 రోజుల్లో ఎన్నికలు రద్దు అయ్యాయని ,ఈ మాత్రం సోయి ప్రభుత్వానికి లేదా అన్నారు. కాంగ్రెస్ అసమర్ధ పాలన వల్ల గ్రామాలు అన్ని వెనకబడి పోతున్నాయన్నాయన్నారు. 22 నెలల పాలనలో గ్రామ పంచాయితీలకు ప్రభుత్వం ఒరగ బెట్టింది ఏం లేదని, ఆనాడు కేసీఆర్ గ్రామాలు బాగుపడతేనే రాష్ట్రం బాగుంటుందని గ్రామ పంచాయితీలకు అధిక నిధుల ఇచ్చి అభివృద్ధి చేస్తే, ఈ ప్రభుత్వం ఆ గ్రామాల అభివృద్ధికి అడ్డుగా నిలవడంతో గ్రామాలు ఆధ్వాన్న స్థితిలోకి వచ్చాయని తెలిపారు. అభివృద్ధి చేతగాక ఈ ప్రభుత్వం అమ్మకాలకు తెరలేపిందని, ఆర్టీసీని సైతం ప్రైవేటికరణ చేసే కుట్ర జరుగుతుందని, మహిళలకు ఉచిత బస్సు అని చెప్పి 13 వందల 50 కోట్ల అప్పు చేసి ఆ అప్పును బస్సు చార్జీలు పెంచి ఆ కుటుంబంలోని మగవారిపై రుద్దుతున్నారని అన్నారు. గతంలో కేసీఆర్ 2వేల కోట్లు ఆర్టీసీ బకాయిలు చెల్లించి అప్పుల్లో ఉన్నా ఆర్టీసిని అభివృద్ధిలో నడిపిస్తే ఈ దుర్మార్గ ప్రభుత్వం ఆర్టీసీని అమ్మేయాలని కుట్ర చేస్తుందని, ప్రభుత్వం పట్ల ప్రజలు కోపంగా ఉన్నారని తెలిపారు. ఇంకా ఇలాంటి పిచ్చి పనులు చేసి వారి సహనాన్ని పరిక్షీస్తే ఉరికించి కొడతారు తస్మాత్ జాగ్రత్త అన్నారు. కార్యక్రమంలో స్టేషన్ ఘన్పూర్ మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర మాజీ ఉపముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య, మాజీ ఎమ్మెల్యేలు ఒడిదల సతీష్ కుమార్ , శంకర్ నాయక్ పాలకుర్తి నియోజకవర్గం, వర్ధన్నపేట నియోజకవర్గం లోని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లపై సీఎం రేవంత్ కు చిత్తశుద్ధి లేదు

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్.వన్నాల వెంకటరమణ



వర్ధన్నపేట, అక్టోబర్ 10 మేజర్ న్యూస్ సూర్య : బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఏమాత్రం చిత్తశుద్ధి లేదని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్.వన్నాల వెంకటరమణ శుక్రవారం ఒక ప్రకటన ద్వారా ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 42 శాతం రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడంతో బీసీలకు మళ్లీ అన్యాయమే జరిగిందని దీనికి రాష్ట్ర ప్రభుత్వ విధానాలే కారణమని సీఎం రేవంత్ రెడ్డి బేషరతుగా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అందరి ముందు నేను నిన్ను కొట్టినట్టు నటిస్తా... నీవు ఏడ్చినట్టు నటించు అన్నట్లు ఉంది రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీరు అన్నారు. బీసీ సమాజంతో కాంగ్రెస్ ప్రభుత్వం నాటకలాడుతుందని, ఇప్పటికైనా బీసీ ఎమ్మెల్యేలు, ఎంపీలు రాజీనామా చేయాలన్నారు. గురువారం బీసీ రిజర్వేషన్ల జీవోను స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ అమలను నిలిపివేస్తూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీచేసే విషయం సీఎం రేవంత్ రెడ్డికి, రాష్ట్ర మంత్రులకు ముందే తెలుసు. కావాలనే తెలంగాణ ప్రజలతో నాటకాలు ఆడుతూ ఎన్నికల పేరుతో కాలయాపన చేస్తూ పబ్బం గడుపు కుంటు, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలను దాటవేస్తుందని మండిపడ్డారు.భారతదేశ చరిత్రలో సుప్రీంకోర్టు, హైకోర్టు నోటిఫికేషన్ వచ్చిన తర్వాత స్టే ఇచ్చిన దాఖలలు ఎప్పుడు లేదని మొట్ట మొదటి సారిగ అది తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి, రేవంత్ రెడ్డి కే దక్కిందని అన్నారు. 60 సంవత్సరాలు ఈ దేశాన్ని పరిపాలించినటువంటి కాంగ్రెస్ పార్టీ, బీసీల మీద ఎప్పుడు ప్రేమ,చిత్తశుద్ధి చూపలేదు.బీసీలు అంటే ఒక ఓటర్లుగా చూసింది తప్ప వాళ్ళ అభివృద్ధికి పాటుపడలేదు. భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాతనే బీసీల కు అండదండగా ఉంటూ బీసీలలో సామాజిక ఆర్థిక రాజకీయ చైతన్యం తీసుకువచ్చిందన్నారు. తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ బీసీల జపం చేస్తుంది. బీసీలను రాజకీయంగా ఆర్థికంగా అణగదొక్కడం కోసమే ఎంపీటీసీ,జడ్పీటీసీ ఎలక్షన్ల పేరుతో ఒక డ్రామా చేస్తుంది. మీకు దమ్ముంటే చిత్తశుద్ధి ఉంటే రిజర్వేషన్ 42 శాతం ప్రకారం బీసీ ఎమ్మెల్యేలను, బీసీ మంత్రులను చెయ్యండి. అప్పుడు తెలంగాణ ప్రజలు మిమ్మల్ని నమ్ముతారు తప్ప ఇట్లాంటి డ్రామాలకు బీసీలు విచ్చిన్నం కారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే రాజీనామా చేసి బీసీనీ ముఖ్యమంత్రి చేయాలన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పై న్యాయస్థానం స్టే ఇవ్వడం సరికాదు నోటిఫికేషన్ ఉన్న నేపథ్యంలో ఎన్నికలను వాయిదా వేయద్దు సుప్రీంకోర్టు ఆదేశాలు ఉన్న స్టే విధించడం బీసీ హక్కులను కాల రాసింది కాంగ్రెస్ ప్రభుత్వం రెండు, మూడు రోజులు సమగ్రంగా విచారించాల్సి ఉన్నప్పటికీ హడావిడిగా ఎందుకు తీర్పు ఇచ్చారు.ఇప్పటికైనా సుప్రీంకోర్టును ఆశ్రయించి న్యాయపరమైన లొసుగులు సవరణలు చేసుకొని ఎన్నికలు అదే సమయానికి సజావుగా జరిగేటట్టు చూసి తెలంగాణ ప్రభుత్వం ప్రజల యొక్కవిశ్వాసాలను, ప్రతిష్టను, హుందాతనాన్ని కాపాడాలన్నారు. బీసీలంతా ఈ సమయంలో కలిసికట్టుగా ఈ ప్రభుత్వం మీద పోరాడి మన రిజర్వేషన్లు సాధించుకోవాలని పొన్నాల వెంకటరమణ పిలుపునిచ్చారు.

# భగ్గుమన్న ఓరుగల్లు






**బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే అగ్రవర్ణాల కుట్ర**

**జీవో 9పై హైకోర్టు స్టే విధించినందుకు బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో భారీ ఎత్తున రాస్తారోకో**

**రిజర్వేషన్లపై పిటిషన్ వేసిన రెడ్డి జాగృతి దిష్టిబొమ్మ దహనం**

**రెడ్డి కులస్తులంతా బీసీ వ్యతిరేకులే**

**బీసీ రిజర్వేషన్లపై రెడ్డి జాగృతి పిటిషన్లు అధర్మం**

**కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటుంది**

**బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భైరీ రవికృష్ణ గౌడ్**

హసన్ పర్తి, అక్టోబర్ 10, మేజర్ న్యూస్ సూర్య: ఓరుగల్లు జిల్లా ఒక్కసారి భగ్గుమన్నది. స్థానిక సంస్థల కోటాలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ జారీ చేసిన జీవో 9 పై హైకోర్టు స్టే విధించడాన్ని తీవ్రంగా ఖండిస్తూ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ నేతృత్వంలో భారీ సంఖ్యలో బీసీ లోకమంతా రోడ్లపైకి వచ్చి హన్మకొండలోని కాకతీయ యూనివర్సిటీ కజంక్షన్ వద్ద రాస్తారోకో, ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం జీవో 9 కి వ్యతిరేకంగా సుప్రీంకోర్టు, హైకోర్టులను ఆశ్రయించిన రెడ్డి జాగృతి సంఘం దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు భైరీ రవికృష్ణ గౌడ్ బీసీ సమాజాన్ని ఉద్దేశించి మాట్లాడారు. స్వాతంత్రం సిద్ధించినప్పటి నుంచి ఇప్పటివరకు బీసీ రిజర్వేషన్లు పెంచిన ప్రతిసారి కింది నుంచి పై కోర్టుల వరకు వేదికగా చేసుకుని రిజర్వేషన్ వ్యతిరేకులు అడ్డుకుంటున్నారని, కోర్టులు కూడా బీసీలకు న్యాయం చేయడం లేదని ఆయన ఆరోపించారు. బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని రాష్ట్ర గవర్నర్ ఆమోదించి ఉంటే రాష్ట్ర హైకోర్టులో బీసీ రిజర్వేషన్లపై స్టే వచ్చే అవకాశం లేదన్నారు. హైకోర్టులో జరిగిన వాదన సందర్భంగా అసెంబ్లీలో చేసిన చట్టానికి గవర్నర్ ఆమోదం ఉందా అని రాష్ట్ర హైకోర్టు పదే పదే ప్రశ్నించిందని, ఒకవేళ గవర్నర్ ఆమోదం కనుక బీసీ రిజర్వేషన్లకు ఉంటే రాష్ట్ర హైకోర్టులో స్టే వచ్చేది కాదన్నారు. బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ పద్ధతి దక్కడానికి మొదటి నుండి బీసీ సమాజమంతా తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నప్పటికీ, బీసీ ప్రధానిగా ఉన్న నరేంద్ర మోడీ ఎందుకు బాధ్యత తీసుకోలేదన్నారు. బీసీ రిజర్వేషన్లపై బిజెపి గల్లీలో మాట..ఢిల్లీలో మాట వినిపిస్తూ ద్వంద్వ వైఖరిని అవలంబిస్తుందన్నారు. బీసీ రిజర్వేషన్లను పెంచుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉందని బిజెపి నాయకులు పదేపదే బీసీ సమాజాన్ని తప్పుదోవ పట్టించారని, బిజెపి నేతలు రాష్ట్ర గవర్నర్ ను కలిసి ఉంటే.. గవర్నర్ సానుకూలంగా నిర్ణయం తీసుకునే వారన్నారు. బీసీల వ్యతిరేక వైఖరిని అవలంబిస్తూనే..బీసీ రిజర్వేషన్ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీయడం సిగ్గుచేటన్నారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో అన్ని రాజకీయ పార్టీలు డ్రామాలాడుతున్నాయని మండిపడ్డారు. ఒక పార్టీపై ఇంకొక పార్టీ నిందలు వేసుకుంటూ బీసీలను బలి పశువులను చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు ఇచ్చిన స్టే అగ్రవర్ణాలు చేసిన కుట్రలన్నారు. జీవో 9పై హైకోర్టు స్టే విధించినందుకు ఉమ్మడి వరంగల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బీసీలంతా రోడ్లపైకి వచ్చి భారీ ఎత్తున రాస్తారోకో ధర్నా, కార్యక్రమాలు చేపట్టారన్నారు. ఈ సందర్భంగా రిజర్వేషన్లపై పిటిషన్ రెడ్డి జాగృతి సంఘం దిష్టిబొమ్మను బీసీ నాయకులు దగ్ధం చేశారు. బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ...రెడ్డి కులస్తులంతా బీసీ వ్యతిరేకులేనని, బీసీ సమాజమంతా రెడ్డి కులస్తులను బహిష్కరించాలని పిలుపునిచ్చారు, బీసీ రిజర్వేషన్లపై రెడ్డి జాగృతి పిటిషన్లు ఆధర్మమని, బీసీ రిజర్వేషన్లు ధర్మమన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లపై ఇప్పటికైనా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. వెంటనే రాష్ట్రపతి, గవర్నర్ ల వద్ద పెండింగ్ లో ఉన్న బిల్లులను అమలు జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. లేని యెడల భారతీయ జనతా పార్టీని తెలంగాణలో నామరూపాలు లేకుండా చేస్తామని హెచ్చరించారు. అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కేంద్ర నాయకత్వంతో ఢిల్లీలో పోరాటం చేసి బీసీ రిజర్వేషన్లను సాధించేవరకు స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ సాయిని నరేందర్, తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోనగాని యాదగిరి గౌడ్, బీసీ జేఏసీ హన్మకొండ కన్వీనర్ తాడిశెట్టి క్రాంతి కుమార్, గడ్డం భాస్కర్, పద్మశాలి సంఘం హన్మకొండ జిల్లా అధ్యక్షులు బచ్చు ఆనందం, వైద్యం రాజగోపాల్, బీసీ సంఘం రాష్ట్ర నాయకులు దాడి మల్లయ్య యాదవ్, మాదం పద్మజదేవి, తమ్మేల శోభరాణి, తడక సుమన్ గౌడ్, పాండవుల సురేష్, వేముల మహేందర్ గౌడ్, తెల్ల సుగుణ, కిషోర్, తంగళ్లపల్లి అరుణ, రమేష్, బూర్గుల ప్రమోద, కామగాని మౌనిక గౌడ్, గొట్టే మహేందర్, కందికొండ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు

## రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులపై

# అవగాహన కల్పించాలి

### జిల్లా కలెక్టర్ డా.సత్య శారద

గీసుగొండ అక్టోబర్ 10 మేజర్ న్యూస్ (సూర్య): వ్యవసాయ శాస్త్రవేత్తలు, విద్యార్థులు ఆధునిక వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ సత్య శారద అన్నారు.శుక్రవారం గీసుకొండ మండలం ఎల్కుర్తి హవేలీలో వ్యవసాయ విద్యార్థులు,రైతులతో నిర్వహించిన అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయంలో వస్తున్న మార్పులను రైతులకు ఎప్పటికప్పుడు చేరవేసి సన్నద్ధం చేయాలని తెలిపారు.ప్రస్తుతం వరి,పత్తి పంటలు కోతకు వస్తున్న నేపథ్యంలో వారికి మార్కెటింగ్ సౌకర్యం కల్పించేందుకు అన్ని రకాల చర్యలు చేపడుతున్నామన్నారు.ధాన్యంతో పాటు పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.జిల్లా వ్యవసాయ అధికారిని కె.అనురాధ మాట్లాడుతూ పత్తి రైతులు తప్పకుండా కెపాసి కిసాన్ యాప్'లో పేరు నమోదు చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ



పరిశోధన సంచాలకుడు ఉమారెడ్డి, విజయ్ భాస్కర్, సాయికిరణ్, శ్రీనివాస్,రియాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.







## మరణించిన కానిస్టేబుల్ కుటుంబానికి బీమా చెక్కును అందించిన సీపీ

హనుమకొండ సూర్యప్రతినిధి, అక్టోబర్ 10, మేజర్ న్యూస్: రోడ్డు ప్రమాదంలో మరణించిన ఆర్మ్డ్ రిజర్వ్ కానిస్టేబుల్ కుటుంబానికి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ చేతుల మీదుగా 5లక్షల ప్రమాద బీమా చెక్కును కానిస్టేబుల్ భార్య కీర్తికి అందజేశారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో ఆర్మ్డ్ రిజర్వ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న పి. హతీరామ్ గత సంవత్సరం మే నెల 10 న జరిగిన రోడ్డు ప్రమాదం కానిస్టేబుల్ హతీరామ్ మరణించాడు.ఈ సందర్భంగా మరణించిన కానిస్టేబుల్ కుటుంబానికి ప్రభుత్వం తరుపున అందజేయాల్సిన బెనిఫిట్ల ను సకాలంలో అందజేసేందుకు తగు చర్య తీసుకోవాల్సిందిగా సీపీ అధికారులను అదేశించారు. కార్యక్రమంలో అదనపు డీసీపీ రవి, సూపరింటెండెంట్ యాకుబ్ బాబా, సహాయకుడు తులసి పాల్గొన్నారు.




# ప్రజలకు జవాబుదారీగా ఉండాలి

### సమాచార హక్కు చట్టం ద్వారా

### సమాచారాన్ని సకాలంలో అందించాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి సూర్య ప్రతినిధి అక్టోబర్ 10 మేజర్ న్యూస్: ప్రజలకు జవాబుదారీగా ఉంటూ సమాచార హక్కు చట్టం ద్వారా పౌరులు కోరిన సమాచారాన్ని నిర్దేశిత వ్యవధిలోగా అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన సమాచార హక్కు చట్టం 2005 వారోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ పనితీరులో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించడంలో సమాచార హక్కు చట్టం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.పౌరులు కోరిన సమాచారాన్ని సకాలంలో అందించడం ప్రతి అధికారి బాధ్యతగా భావించాలని సూచించారు. అలాగే స్వచ్ఛందంగా ఇవ్వాల్సిన సమాచారాన్ని పౌరులకు సులభంగా అందుబాటులో ఉంచే విధంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమానికి ముందు అధికారులు, సిబ్బందితో సమాచార హక్కు చట్టాన్ని గౌరవిస్తూ పౌరులు కోరిన సమాచారాన్ని సకాలంలో అందిస్తానని, స్వచ్ఛందంగా ఇవ్వవలసిన సమాచారాన్ని పౌరులకు అందుబాటులో ఉండేలా వ్యవహరిస్తారని, పనితీరులో పారదర్శకతను, జవాబుదారీతనాన్ని పాటిస్తూ పని చేస్తానని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఎస్డిసి రమేష్, ట్రైని డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ ను కలిసిన శిక్షణ డిప్యూటీ కలెక్టర్

### ఇటీవల నూతనం గా ఎంపికైన డిప్యూటీ కలెక్టర్



వరంగల్ అక్టోబర్ 10 మేజర్ న్యూస్ సూర్య: ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన గ్రూప్ 1 ద్వారా డిప్యూటీ కలెక్టర్ గా ఎంపికైన శృతి హర్షిత శుక్రవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదను కలెక్టర్ కార్యాలయం లో మర్యాదపూర్వకం గా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భం గా కలెక్టర్ ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు. శృతి హర్షిత వరంగల్ జిల్లా లో డిప్యూటీ కలెక్టర్ గా శిక్షణ పొందనున్నారు.

## నేడు ప్రధాన మంత్రి చేతుల మీదుగా ప్రధాన మంత్రి

# ధన్-ధాన్య కృషి యోజన ప్రారంభం

### జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

### కలెక్టరేట్ నుండి కలెక్టర్ హాజరు

### గ్రామ, మండల, జిల్లా స్థాయి అధికారులతో సమీక్షించిన కలెక్టర్



జనగామ జిల్లా సూర్యప్రతినిధి, అక్టోబర్ 10 , మేజర్ న్యూస్: కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన ప్రధాన మంత్రి ధన్-ధాన్య కృషి యోజన పథకాన్ని నేడు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించనున్నారని ఈ పథకానికి జనగామ జిల్లా ఎంపిక అయ్యిందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. ప్రధాన మంత్రి ధన్-ధాన్య కృషి యోజన పథకాన్ని నేడు ప్రధాన మంత్రి ప్రారంభించనున్న సందర్భంగా చేపట్టాలిసిన ఏర్పాట్ల గురించి శుక్రవారం కలెక్టరెట్ లోని వీసీ హల్ నుండి వ్యవసాయ, గ్రామీణభివృద్ధి, మత్స్య, కో ఆపరేటివ్ తదితర శాఖ ల అధికారులతో కలెక్టర్ గూగుల్ మీటింగ్ నిర్వహించి పలు ఆదేశాలను జారి చేసారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ పేదలు, యువత, రైతులు, మహిళల జీవితాలను మెరుగుపరచడం లక్ష్యంగా పీఎండిడికేవై పథకం దోహదపడు




తుందన్నారు . వ్యవసాయం మాత్రమే కాకుండా మత్స్య సంపద, పశుసంవర్ధకం తదితర రంగాలపై ప్రత్యేక దృష్టి పెట్టి స్కేల్, టెక్నాలజీ, సంస్థాగత బలాన్ని పెంచి తద్వారా అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధి కోసం ఈ పథకం కింద జిల్లా ఎంపిక జరిగిందన్నారు దీని ద్వారా వ్యవసాయం, అనుబంధ రంగాలలో స్థానిక జీవనోపాధి కల్పించి స్థిరమైన గ్రామీణ జీవనోపాధిని సృష్టించడం జరుగుతుందని తెలిపారు. వచ్చే 6 సంవత్సరాల వరకు అమలు అయ్యే ఈ పథకం లో భాగంగా జిల్లాలో వివిధ శాఖ ల ద్వారా చేపట్టే వివిధ రకాల కార్యకలాపాలకు సంబందించిన యాక్షన్ ప్లాన్ ను రూపొందిస్తున్నట్లు తెలిపారు. నేడు జరిగే ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రోటోకాల్ ప్రకారం గా ప్రజాప్రతినిధులకు సమాచారం అందించాలని, అదే విధంగా జిల్లాలోని అందరు రైతులు, స్వయం సహాయక సభ్యులు, వ్యవసాయ అనుబంద అసోసియేషన్ ప్రతినిధులు అందరూ పిఎండిడికేవై ప్రారంభ ప్రసార కార్యక్రమం లో భాగస్వామ్యం అయ్యేలా ఏర్పాట్లు చేయాలన్నారు. వీసీ లో జిల్లా వ్యవసాయ అధికారి అంబికా సోని, డి ఆర్డీ వో వసంత, జిల్లా కో ఆపరేటివ్ అధికారి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి, ఏడిఏ లు, ఎం ఈ ఓ, ఏ ఈ ఓ లు తదితరులు పాల్గొన్నారు.

# 12న చిన్నారులకు పల్స్ పోలియో కార్యక్రమం



హనుమకొండ సూర్య ప్రతినిధి, అక్టోబర్ 10, మేజర్ న్యూస్: అప్పుడే పుట్టిన పాప నుంచి 5 ఏళ్లలోపు చిన్నారులందరికీ తల్లిదండ్రులు ఈ నెల 12వ తేదీన(ఆదివారం)పల్స్ పోలియో చుక్కలను తప్పని సరిగా వేయించి పోలియో నిర్మూలనకు సహకరించాలని హనుమకొండ జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని మిని కాన్ఫరెన్స్ హాల్ లో ఆదివారం నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయడంపై వైద్య ఆరోగ్యశాఖ సంబంధిత విభాగాల , ప్రోగ్రాం అధికారులతో పల్స్ పోలియో డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్వో వై. వి. గణేష్ మాట్లాడుతూ దేశంలో గత 14 సంవత్సరముల నుండి పోలియో కేసులు నమోదు కానప్పటికీ కొన్ని పక్కనున్న దేశాలలో కేసులు నమోదవుతున్న కారణంగా కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలు అనుగుణంగా దేశంలోని 269 జిల్లాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుండగా మన రాష్ట్రంలో హనుమకొండ జిల్లాతో పాటు ఐదు జిల్లాలలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ నెల 12వ తేదీన పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అనుబంధ శాఖ అధికారులు సమన్వయంతో వ్యవహరించాలన్నారు. గతంలో నిర్వహించిన మాదిరిగానే మున్సిపల్ కార్పొరేషన్ , మహిళ శిశు సంక్షేమ శాఖకు చెందిన అంగన్వాడీ కార్యకర్తలు, పంచాయతీ సిబ్బంది , ఉపాధ్యాయులు, మహిళా సమాఖ్య గ్రూపులకు చెందిన వారు కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కృషి చేయాలన్నారు. పల్స్ పోలియో కార్యక్రమం గురించి వివిధ మాధ్యమంలో ద్వారా ప్రజలకు తెలియజేయాలని అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. సమావేశంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎ.అప్పయ్య మాట్లాడుతూ ఈ నెల 12న బూతుల వద్ద మిస్ అయిన పిల్లల కోసం 13, 14, 15 వ తేదీల్లో బృందాలు ఇంటింటికి తిరిగి చుక్కలు వేస్తారని ఆయన చెప్పారు. జిల్లాలో 0 నుండి 5 సంవత్సరాల వయసు గల 84301 )మంది పిల్లలకు పోలియో చుక్కలు వేసేందుకు (472 )పోలియో చుక్కల కేంద్రాలను (17 )ట్రాన్సిట్ పాయింట్లు అలాగే మొబైల్ బృందాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పల్స్ పోలియో బూతులలో పని చేస్తాయన్నారు. అదే రోజున హైరిస్క్ ఏరియాలలో పిల్లలకు మొబైల్ బృందాలు పోలియో విధులు నిర్వహిస్తాయి.ఇటుక బట్టీల ప్రాంతాలు, స్లమ్ ఏరియాలు, తాత్కాలిక వసతి ఏర్పాటు చేసుకున్న ప్రాంతాలు పనిచేసే ప్రాంతాలు, మై గ్రేటెడ్ లేబర్ నివసించే ప్రాంతాలలో ఐదేళ్ల చిన్నారులను గుర్తించి టీకాలు వేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అలాగే బస్టాండ్ లో, రైల్వే స్టేషన్ లో ట్రాన్సిట్ బూతులు ఏర్పాటు చేస్తున్నామని ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ,స్వచ్ఛంద సంస్థలు,, మహిళా సమాఖ్య సభ్యులు, మున్సిపల్ , పంచాయతీ సిబ్బందిపాల్గొనాలని డాక్టర్ అప్పయ్య విజ్ఞప్తి చేశారు. సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి జయంతి ,జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్, మున్సిపల్ కార్పొరేషన్ ముఖ్య వైద్యాధికారి డాక్టర్ రాజారెడ్డి, అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ టి మదన్మోహన్ రావు, టీబీ నియంత్రణ అధికారి డాక్టర్ హిమబిందు, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ జ్ఞానేశ్వర్ల, డాక్టర్ ఇక్త దార్ అహ్మద్ , ట్రై సిటీస్ అపార్ట్మెంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు రెంటాల కేశవరెడ్డి, డి ఎల్ పి ఓ గంగాభవాని, జిల్లా మాస్ మీడియా అధికారి వి అశోక్ రెడ్డి, 108 ప్రోగ్రామ్ మేనేజర్ శ్రీ నసీరుద్దీన్, ఎం శ్రీనివాస్, వ్యాక్సిన్ విభాగం నుండి రమేష్ సునీల్ జయంతి ,శిరీష, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం సేకరణలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా

# అధికారులు సమన్వయంతో పనిచేయాలి



కొనుగోలు కేంద్రాలలో సరైన తూకం, తేమశాతం, రవాణా నిల్వ వంటి అంశాలలో పారదర్శకత ఉండేలా చర్యలు తీసుకోవాలి

వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ శారద

కొనుగోలు కేంద్రాల నిర్వహణపై రైస్ మిల్లర్లు, ట్రాన్స్‌పోర్టర్లతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్





వరంగల్, అక్టోబర్ 10, మేజర్ న్యూస్ సూర్య: రైతుల నుండి ధాన్యం సేకరణలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో రానున్న ఖరీఫ్ 2025-26 సీజన్లో ధాన్యం సేకరణ పై మిల్లర్లు, ట్రాన్స్పోర్టర్లతో శుక్రవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సమీక్ష సమావేశం నిర్వహించారు.సమావేశంలో అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి, జడ్పీ సీఈఓ ఇంచార్జ్ డీఆర్డీఓ రాంరెడ్డి, డి ఏ ఓ అనురాధ డీసీఓ నీరజా, డీసీఎస్ఓ కిష్టయ్య డి యం సంధ్యారాణి, డి ఎం ఓ సురేఖ, ఆర్టీవో శోభన్ మరియు లీగల్ మెట్రోలజీ మనోహర్ తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో సరియైన తూకం, తేమ శాతం, రవాణా, నిల్వ వంటి అంశాలలో పారదర్శకత ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.మిల్లర్లు ధాన్యాన్ని సమయానికి దిగుమతి చేసుకోవాలని సూచించారు. లారీ ట్రాన్స్పోర్టర్లు సకాలంలో రవాణా ఏర్పాట్లు చేసి, రైతుల ధాన్యం ఎక్కడా ఆగకుండా చూడాలని సూచించారు. ఖరీఫ్ సీజన్ లో దాదాపు వరి ధాన్యం రెండు లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం అంచన వేయగా అందుకు గాను 266 ధాన్యం కొనుగోలు సెంటర్లను ఏర్పాటు చేయుటకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ సంబధిత అధికారులను ఆదేశించారు. రైతులకు వరి ధాన్యం తేమ శాతం పై అవగాహన కల్పించేందుకు గ్రామపంచాయతీ లలో రికార్డింగ్ వేయించినట్లయితే కొంతవరకు రైతులకు అవగాహన కలిగించిన వాళ్ళం అవుతామని అన్నారు. ఈ ఖరీఫ్ సీజన్ లో ధాన్యం ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నందున కొనుగోలు సెంటర్లను గతంలో కంటే 65 కొనుగోలు కేంద్రాలు ఎక్కువ పెంచడం జరిగిందని, ఇందుకు అనుగుణంగా లారీ ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్ లకు కూడా ధాన్యం రావాణ కొరకు వాహనాలు పెంచాలని తెలిపారు. ముందస్తు జాగ్రత్తల నిమిత్తం తగు సూచనలు చేశారు. సమీక్షలో పాల్గొన్న అధికారులు కొనుగోలు కేంద్రాల కార్యకలాపాలపై వివరణ ఇచ్చారు. కలెక్టర్ సంబంధిత శాఖలు సమన్వయంతో వ్యవహరించి, రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి మాట్లాడుతూ గన్ని బ్యాగులు, టార్పాలిన్ ముందస్తు జాగ్రత్తల నిమిత్తం అందుబాటులో ఉండేలా చూడాలని సంబంధిత అధికారులని ఆదేశించారు.మిల్లర్లు 10 శాతం బ్యాంకు గ్యారెంటీ తప్పనిసరి అని మిల్లర్లు వారి మిల్లింగ్ కెపాసిటీ ప్రకారం బ్యాంకు గ్యారంటీ చెల్లించాలని పేర్కొన్నారు. ప్యాడీ క్లీనర్లు,టార్పాలిన్ సమస్యలు రాకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని డిఎంఓ సురేఖను ఆదేశించారు.ట్రాన్స్పోరటేషన్ మరియు బర్దాను సమస్య రాకుండా చూడాలని డి ఎం ను, మరియు రైస్ మిల్లర్ల ట్యాగింగ్ విషయం లో ఎలాంటి సమస్యలు తేలేతత్తకుండా చూడాలని ఆదేశించారు.పిపిసి సెంటర్లను గతంలో 103 సెంటర్ల గాను ప్రస్తుతం 47సెంటర్లను పెంచి మొత్తం 150 సెంటర్లు ఏర్పాటు ప్రణాళిక సిద్ధం చేశామని, ట్రక్ షీట్ లేని వాటిని లోడింగ్ చేయకూడదని, ప్యాడి క్లీనర్ ద్వారా క్లీన్ చేసిన ధాన్యాన్ని సెంటర్లోకి వచ్చేలా చూడాలని డి సి ఓ నీరజ పేర్కొన్నారు జడ్పీ సీఈవో ఇన్చార్జ్ డిఆర్డిఓ రామిరెడ్డి మాట్లాడుతూ రానున్న ఖరీఫ్ సీజన్లో వరి ధాన్యం పంట అంచన మేరకు ధాన్యం ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నందున సెంటర్లను పెంచి త్వరగా ధాన్యం సేకరణ చేసేందుకు సెంటర్ నిర్వాహకులకు ట్రైనింగ్ ఇవ్వడం జరు గుతుందని అన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. సరియైన సమయానికి హార్వెస్ట చేసేలా అవగాహన కల్పించాలని ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. సమావేశంలో జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గోనెలా రవీందర్, కోశాధికారి ఇరుకు కోటేశ్వరరావు, కార్యదర్శి సత్యనారాయణ తోపాటు రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

# పత్తి రైతులు ఎంఎస్‌పి సేకరణను ప్రారంభించాలి

హెల్ప్ డెస్క్ సౌకర్యాన్ని ఏర్పాటు చేసి రైతులకు నాణ్యమైన వ్యవసాయ ఉత్పత్తులు తీసుకువచ్చేలా అవగాహన కల్పించాలి

వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

ఎనుమాముల, అక్టోబర్ 10 ,మేజర్ న్యూస్ సూర్య: ఊహించని వర్షాల కారణంగా పత్తి పంట నాణ్యత దెబ్బతిందని ఈ సమస్య కారణంగా తేమశాతం 12 శాతం నుండి 20% కు పెరిగిందని పత్తి రైతులు ఎం ఎస్ పి సేకరణను ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శుక్రవారం వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డు ను సందర్శించి యార్డ్ లో మొక్కజొన్న, పప్పుధాన్యాలు, పత్తి రైతులతో కలెక్టర్ సంభాషించారు. మొక్కజొన్న నాణ్యతను, పత్తి రైతుల లాట్ ధరలను పరిశీలించారు. మార్కెట్ యార్డ్లో సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలనిఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు కలెక్టర్ ను కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ సిసిఐ కార్యకలాపాలు, ఎం ఎస్ పి వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. హెల్ప్ డెస్క్ సౌకర్యాన్ని ఏర్పాటుచేసి రైతులకు నాణ్యమైన వ్యవసాయ ఉత్పత్తులను తీసుకురావడానికి అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. చలువ పందిళ్ళు వంటి తాత్కాలిక షెడ్ సౌకర్యాన్ని కూడా ఏర్పాటుచేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి



సురేఖ, సెక్రటరీ గ్రేడ్-2, యార్డ్ సిబ్బంది, చాంబర్ ఆఫ్ కామర్స్ మరియు పరిశ్రమ సభ్యులు పాల్గొన్నారు.





# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలి

### టిఆర్పీ జిల్లా నాయకుడు రవి పటేల్

### భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ధర్నా, రాస్తారోకో ఆందోళన చేస్తున్న నాయకులను అదుపులోకి తీసుకున్న పోలీసులు



భూపాలపల్లి, టౌన్ అక్టోబర్ 10 మేజర్ న్యూస్ సూర్య:బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టిఆర్పీ)జిల్లా నాయకుడు రవి పటేల్ డిమాండ్ చేశారు. శుక్రవారం తెలంగాణ రాజ్యాధికార పార్టీ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్త బంద్ లో భాగంగా పార్టీ జిల్లా నాయకులు రవి పటేల్ ఆధ్వర్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద ధర్నా, రాస్తారోకో నిర్వహించారు అంతకుముందు నాయకులు, కార్యకర్తలు కలిసి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ సెంటర్ వద్ద ప్రధాన రహదారిపై ధర్నా చేస్తున్న విషయాన్ని గమనించిన ఎస్సై సాంబమూర్తి ట్రాఫిక్ ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని తమ సిబ్బందితో వెళ్లి ధర్నా చేస్తున్న నాయకులను బలవంతంగా లాక్కెళ్లి, అదుపులోకి తీసుకుని వదిలేశారు. ధర్నా సందర్భంగా టిఆర్పీ జిల్లా నాయకుడు రవి పటేల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బీసీలను



అణిచివేయడానికి పెద్ద మొత్తంలో పోలీసులను మోహరించి ఉద్యమాన్ని అణిచివేసే విధంగా కఠినంగా వ్యవహరిస్తుందన్నారు. ఏం జరిగినా తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు, కార్యకర్తలు భయపడేది లేదన్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ ఇచ్చే వరకు పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు చేస్తామని చెప్పారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, బిజెపి పార్టీలకు బీసీలపై చిత్తశుద్ధి లేదని, 42 శాతం రిజర్వేషన్లపై అన్ని పార్టీలు తమ ద్వంద వైఖరిని ప్రకటిస్తున్నాయన్నారు. 64శాతం ఉన్న బీసీలు తమ రిజర్వేషన్ల కోసం తెలంగాణ ఉద్యమ తరహాలో మరో ఉద్యమం చేయవలసిన ఆవశ్యకత ఏర్పడిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్ 9లో ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురాకుండా దొంగ కారణాలు చెప్పి వెనకబడేస్తున్నారని విమర్శించారు. అన్ని పార్టీలకు స్థానిక సంస్థల ఎన్నికల మీద ఉన్న శ్రద్ధ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడంలో లేదని, కావున ప్రజలంతా కాంగ్రెస్, బీఆర్ఎస్, బిజెపి నేతలను నిలదీయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిఆర్పీ జిల్లా నాయకులు కరుణాకర్, చంద్రశేఖర్, సంతోష్, శ్రీను, వెంకన్న, సమ్మయ్య, నవీన్, అక్షయ్, సన్నీ, శంకర్రావు, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



## బ్యాంకు భవన నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన రీజినల్ మేనేజర్ ఆశలత



స్టేషన్ ఘనపూర్, అక్టోబర్10,మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం తాటికొండ గ్రామానికి మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి కృషి వల్ల తెలంగాణ గ్రామీణ వికాస బ్యాంకు మంజూరయింది. ఈ సందర్భంగా గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ సుధీర్ రెడ్డి చేసిన సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా బ్యాంకు భవనం నిర్మించ బోయే స్థలాన్ని తెలంగాణ గ్రామీణ వికాస బ్యాంకు రీజనల్ మేనేజర్ ఆశలత శుక్రవారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి, గ్రామ పెద్దలు ఉమ్మగోని రాజు, పండుగ రాజయ్య, గౌడ సంఘం అధ్యక్షుడు బొంగోని యాదగిరి, మార్క రాజయ్య,గాజుల రమేష్, పండుగ కనుకయ్య ఎడమ గట్టయ్య,ఎడమ రమేష్,మూషిణి స్వామి, ఉమ్మగోని అశోక్, తదితరులు పాల్గొన్నారు.




## డిజిటల్ హుండీని భక్తులు సద్వినియోగం చేసుకోవాలి

### కెనరా బ్యాంకు మేనేజర్ లకావత్ సునీల్ కుమార్

తాడ్వాయి అక్టోబర్ 10మేజర్ న్యూస్ సూర్య మేడారానికి వచ్చే భక్తుల కోసం డిజిటల్ హుండీని ఏర్పాటు చేశామని కెనరా బ్యాంక్ మేనేజర్ లకావత్ సునీల్ కుమార్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడారంలో సమ్మక్క సారలమ్మల దర్శనానికి వచ్చే భక్తులకు మారిన పరిస్థితులకు అనుగుణంగా కెనరా బ్యాంకు తాడ్వాయి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశామని డిజిటల్ హుండీ క్యూఆర్ స్కానర్ ద్వారా సమ్మక్క సారలమ్మ బ్యాంకు ఖాతాలోనేరుగా భక్తులు వేసిన కానుకలు జమ అవుతాయి. భక్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలోఈఓ వీరాస్వామి,జగదీశ్వర్, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియాను తగిన రీతిలో ఉపయోగించుకోవాలి

### కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్. జి. పోశయ్య



వర్ధన్నపేట అక్టోబర్ 10 మేజర్ న్యూస్ సూర్య: విద్యార్థులు సోషల్ మీడియాలో తగిన రీతిలో ఉపయోగించుకొని ఎన్నో విషయాలను పరిశోధించాలని వర్ధన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్. జి. పోశయ్య అన్నారు. శుక్రవారం వర్ధన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, సి.సి.ఈ. ఆదేశాల మేరకు వరల్ మెంటల్ హెల్త్ డే సందర్భంగా కళాశాల హెల్త్ క్లబ్ ఆధ్వర్యంలో స్టేట్ లెవెల్ ఎస్సే రైటింగ్ కాంపిటీషన్ 'ద ఇంపాక్ట్ ఆఫ్ హెల్త్ ఇష్యూస్ ఆన్ స్టూడెంట్ మెంటల్ హెల్త్ ' అనే అంశంపై నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్. జి. పోశయ్య మాట్లాడుతూ సోషల్ మీడియాను తగిన రీతిలో ఉపయోగించుకొని మీ భవిష్యత్తు కు పునాది వేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. భవిష్యత్తులో విద్యార్థులు అనేక అంశాలపై పరిశోధనలు నిర్వహించి లక్ష్యాలను సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సిహెచ్. రాజు, హెల్త్ క్లబ్ కోఆర్డినేటర్ డాక్టర్ కె సంధ్య , హెల్త్ క్లబ్ మెంబర్ డాక్టర్ సిహెచ్ స్నేహలత రెడ్డి, డాక్టర్ బి విష్ణుకుమార్, డాక్టర్ జి రజిత డాక్టర్ మధుసూదన్ రెడ్డి డాక్టర్ సంపత్ రెడ్డి డాక్టర్ ఎన్ శ్రీనివాస్, డాక్టర్. పి. సుధారాణి డాక్టర్. బి. శ్వేత మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# నిబంధనల ప్రకారం టపాసుల దుకాణాలు నిర్వహించాలి

## సమాచార హక్కు చట్టం అమలు ప్రతి ఒక్కరి బాధ్యత

## అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.అనిల్ కుమార్







మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 10,మేజర్ న్యూస్ (సూర్య): నిబంధనల ప్రకారం టపాసుల దుకాణాలు నిర్వహించాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.అనిల్ కుమార్ తెలిపారు.శుక్రవారం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, అధ్యక్షతన దీపావళి పండుగ, సమాచార హక్కు చట్టం అమలు పై రెవెన్యూ డివిజనల్ అధికారులు, డిఎస్పి తిరుపతిరావు, మున్సి పల్ కమిషనర్లు, తహసిల్దార్లు సంబంధిత అధికారులతో కలసి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ దీపావళి పండుగ సందర్భంగా ప్రభుత్వం సూచించిన ప్రకారం టపాసుల దుకాణాలను ఏర్పాటు చేయాలని, సంబంధిత దుకాణదారులకు తగిన రక్ష ణలు పాటిస్తూ టపాసులను జాగ్రత్తగా అమ్మకాలు కొనసాగించాలని, అమ్మ కాలు జరిగే ప్రదేశంలో ఫైర్ సేఫ్టీ, విద్యుత్ సేఫ్టీ, నిబంధనలు కచ్చితంగా పాటించాలని, అమ్మకాల కేంద్రాల వద్ద వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, మున్సిపల్, రెవెన్యూ, ఫైర్ సంబంధిత విభాగాలు సమన్వయంతో కలిసి పని చేయాలని ఆదేశించారు. ప్రజలు టపాసులు కాల్చే సమయాలలో తీసుకో వలసిన జాగ్రత్తలపై ఆయన అన్ని విభాగాల అధికారుల అభిప్రాయాలను సేకరించి అందుకు అనుగుణంగా సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకొని ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు.సమాచార హక్కు చట్టం – 2005, అమలు వారోత్సవాల సందర్భంగా ప్రతి ఒక్కరూ వారి వారి విభాగాలకు చెందిన సమాచార దరఖాస్తులను త్వరితగతిన దరఖాస్తుదా రులకు పారదర్శకంగా,వేగంగా సమాచారం అందించాల్సిన బాధ్యత ప్రతి ఒకరిపై ఉందని అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా సమాచార వారోత్సవాలు జరుపుకోవడం జరుగుతుందని అందులో భాగంగా ఈరోజు జిల్లాలో అవగాహన కార్యక్రమం నిర్వహించి హాజరైన అధికారులతో సమాచార హక్కు చట్టం ప్రతిజ్ఞను చేశారు.ఈ కార్యక్రమంలో తొర్రూరు, మహబూబాబాద్ రెవిన్యూ డివిజనల్ అధికారులు గణేష్, కృష్ణవేణి, డిఎస్పి తిరుపతిరావు, డిపిఓ హరిప్రసాద్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ రవి రాథోడ్, మరిపెడ, తొర్రూరు, మహబూబాబాద్ కేసముద్రం, డోర్నకల్ మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు రాఘవరెడ్డి, స్టేషన్ హౌస్ ఫైర్ ఇన్స్పెక్టర్ మోహన్ రావు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మానసిక దివ్యాంగులను ఏ విషయంలోనూ తక్కువ చేయవద్దు

## ప్రధాన న్యాయమూర్తి నిర్మల గీతాంబ

వరంగల్ లీగల్ అక్టోబర్ 10: మేజర్ న్యూస్ (సూర్య) మానసిక దివ్యాంగులను చేరదీసి వారిని ఏ విషయంలో తక్కువ చేసి చూడవద్దని వరంగల్ జిల్లా న్యాయ సేవా సంస్థ చైర్మన్, ప్రధాన న్యాయమూర్తి విబి నిర్మల గీతాంబ అన్నారు.ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం (వరల్ మెంటల్ హెల్త్ డే) సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, వరంగల్ కార్యదర్శి యం.సాయి కుమార్ అధ్యక్షతన వరంగల్ కాశిబుగ్గ లోని మిషనరీస్ ఆఫ్ ఛారిటి మేథో దివ్యాంగులైన చిన్నారులకు ఉచిత వైద్య శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రధాన న్యాయమూర్తి వి.బి.నిర్మలా గీతాంబ హాజరై మాట్లాడుతూ మానసిక దివ్యాంగులను చేరదీసి, వారిని ఏ విషయంలోనూ తక్కువ చేసి చూడొద్దని, దివ్యాంగులకు సేవ చేస్తున్న సిబ్బందిని అభినందించారు. న్యాయ సేవలు, సహకారం కోసం న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించాలని, భవిష్యత్తులో కూడా మానసిక దివ్యాంగులకు కావలసిన అన్ని రకాల వైద్య సేవలకు జిల్లా న్యాయ సేవ సంస్థలను సంప్రదించవచ్చని సూచించారు.ఈ సందర్భంగా మేథో దివ్యాంగులకు పండ్లు,మిఠాయిలను అందించి, ప్రధాన న్యాయమూర్తి వారితో కలిసి కాసేపు సరదాగా గడిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి లీగల్ ఏయిడ్ కౌన్సిల్ శ్రీనివాసరావు, ఇంతెజార్గంజ్ సబ్ ఇన్స్పెక్టర్లు టీ.తేజ, ఎన్.వెంకటేశ్వర్లు డా.క్యూరీ, డా.అనూహ్య, సిస్టర్ సవీన మరియా, సిస్టర్ అంజలిక మరియా తదితరులు పాల్గొన్నారు.












## మానసిక ఆరోగ్యంపై న్యాయవిజ్ఞాన సదస్సు

ములుగు టౌన్, అక్టోబర్ 10, మేజర్ న్యూస్ సూర్య : ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ములుగు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో మానసిక ఆరోగ్యంపై న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ మాట్లాడుతూ, శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక, సామాజిక ఆరోగ్యం కూడా సమానంగా ముఖ్యమని తెలిపారు. మన ఆలోచనలు, భావోద్వేగాలను నియంత్రించుకోవడం ద్వారా మానసిక ప్రశాంతత సాధ్యమని అన్నారు. డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్ మాట్లాడుతూ, సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవాలని, డిప్రెషన్, ఆందోళన, మద్యపానం, మాదకద్రవ్యాల వినియోగం వలన అనేక మంది మానసికంగా ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. మానసిక వికలాంగులు, ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి జిల్లా న్యాయ సేవా అధికారి సంస్థ ద్వారా ఉచిత న్యాయ సహాయం అందిస్తున్నామని తెలిపారు. అనంతరం ఆసుపత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎమ్ఓ ప్రేమ్సింగ్, పారా లీగల్ వాలంటీర్లు ఎన్. బాబు, ఊకె. శేఖర్, డీఎల్ఎస్ఏ సిబ్బంది మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## బీరెల్లీ చెరువులో యువకుడు గల్లంతు

తాడ్వాయి అక్టోబర్ 10మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని బీరెల్లి ఊర చెరువులో మంకిడి పవన్ ( 25) చెరువులో పడి గల్లంతయ్యాడు .గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం బీరెల్లి గ్రామంలో బాసాని రామ కృష్ణా అనారోగ్యంతో మరణించాడు. ఆయన అంతిమ యాత్రలో పాల్గొని అనంతరం చెరువులోకి స్నానానికి స్నేహితులతో వెళ్లి మునిగిపోయారు. తోటి స్నేహితులు గమనించి చెరువులో గాలింపు చర్యలు చేపట్టినప్పటికీ మృతదేహం దొరకలేదు అనంతరం పోలీసులకు సమాచారం అందించారు.ఎన్ డి ఆర్ ఎఫ్ బృంధాలు డెడ్ బాడి కోసం గాలిస్తునారు. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.



# అంగన్ వాడి కేంద్రాల పనితీరు మెరుగు పరచాలి

**గర్భిణీలు, పిల్లల హాజరు శాతం పెరగాలి**


**వైద్యాధికారుల సహకారం తీసుకోవాలి**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



జనగామ జిల్లా సూర్యప్రతినిధి, అక్టోబర్ 10 మేజర్ న్యూస్ : అంగన్వాడీ కేంద్రాల పనితీరు మెరుగుపరచాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయ సమావేశపు హాల్ లో అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ, పనితీరు పై కలెక్టర్ సంబంధిత అధికారులతో సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అంగన్వాడీ కేంద్రాల కార్యకలాపాల ప్రగతిని శాఖ అధికారులు, సిబ్బందితో సమీక్షిస్తూ ఆరోగ్యవంతమైన సమాజం కొరకు పునాది లొనే పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకుంటున్నందున 100 శాతం ఫలితాలు ఉండాలన్నారు.హాజరు శాతం పెరగాలని, తగ్గకూడద న్నారు. తగ్గితే అందుకుగల కారణాలు విశ్లేషించి తదనుగుణంగా చర్య లు తీసుకోవాలని తెలిపారు. చిన్నారులకు సామ్, మామ్ లను నమోదు చేసి ఆరోగ్యాల కనుగుణంగా వైద్యాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిం చాలన్నారు. అంగన్ వాడి కేంద్రాలకు సరఫరా చేస్తున్న కందిపప్పు, గ్రుడ్లు,బియ్యం నాణ్యతను ఎప్పటికప్పుడు పరిశీలించుకోవాలని పేర్కొ న్నారు. క్లస్టర్ వారీగా సమావేశాలు ఏర్పాటుచేసి అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ తీరు మెరుగుపరిచేందుకు అవగాహన పరచాలన్నారు. సమీక్ష సమావేశంలో ఆర్.బి.ఎస్.కె.డాక్టర్ అశోక్, సి.డి.పి.ఓ.లు, సూపర్ వైసర్ లు, పోషణ అభియాన్ సిబ్బంది పాల్గొన్నారు.

## లేఅవుట్ అనుమతుల కోసం కలెక్టర్ అధ్యక్షతన లేఅవుట్ కమిటీ సమావేశం



వరంగల్ ,అక్టోబర్ 10, మేజర్ న్యూస్: వరంగల్ జిల్లాలో లేఅవుట్ అనుమతుల కోసం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధ్యక్షతన లేఆవుట్ కమిటీ సమావేశం శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించారు. సమావేశంలో వరంగల్ జిల్లా జిడబ్ల్యూ ఎంసీ పరిధి లో ఒక లే అవుట్, వర్ధన్నపేట మునిసిపల్ పరిధిలో రెండు అనుమతుల కోసం ప్రతిపాదనలను కమిటీ నిబంధనల ననుసరించి పరిశీలించి, సమావేశంలో చర్చించి అనుమతి మంజూరు చేసింది. సమావేశంలో జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ చాహాత్ బాజ్ పాయి, ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, డిటిసిపి జ్యోతి, కుడా పిఓ అజిత్ రెడ్డి, సిటీ ప్లానర్ రవీందర్, జిల్లా పంచాయతీ రాజ్ అధికారి ఇజ్జగిరి, జిల్లా రోడ్ల భవనాల అధికారి రాజేందర్, జిల్లా ఇరిగేషన్ అధికారి కిరణ్ కుమార్, నర్సంపేట, వర్ధన్నపేట మునిసిపల్ కమిషనర్లు సమ్మయ్య, భాస్కర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# యువతలో నైపుణ్యం ఉంటే ఉజ్వాల భవిష్యత్తు

**కలెక్టర్ రాహుల్ శర్మ**

**జిల్లా కేంద్రంలోని ఏటీసీని సందర్శించిన కలెక్టర్**

**ల్యాబ్ యంత్రాల పరిశీలన**

భూపాలపల్లి, సూర్య ప్రతినిధి అక్టోబర్ 10 మేజర్ న్యూస్:యువతలో నైపుణ్యం ఉంటే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని విద్యార్థులు చేసే పనిలో పర్ఫెక్ట్గా ఉండాలని, నైపుణ్యం ఉన్నవారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు విస్తారంగా ఉంటాయని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఆధునాతన సాంకేతిక కేంద్రాన్ని ఏటీసీనిజిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ శుక్రవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ల్యాబ్లను, పరికరాలను పరిశీలించి వాటి పని విధానాన్ని వివరంగా అడిగి తెలుసుకున్నారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఆధునాతన పరికరాలు ఏర్పాటు చేసినందున వాటిని సమర్థంగా ఉపయోగించి నైపుణ్యం సాధించాలని విద్యార్థులకు సూచించారు.తరగతి గదులను సందర్శించిన కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడారు.క్రమం తప్పక కళాశాలకు హాజరు కావాలని, ఎంపిక చేసుకున్న కోర్సుల్లో చక్కటి నైపుణ్యం సాధించాలని సూచించారు. ప్రిన్సిపల్ జూమ్లా నాయక్ కలెక్టర్కు ఏటీసీలో ఒక సంవత్సరం, రెండు సంవత్సరాల వ్యవధిలో



6 కోర్సులు అందుబాటులో ఉన్నాయని, మొత్తం 244 మంది విద్యార్థులు నమోదు చేసుకునే అవకాశం ఉండగా ఇప్పటివరకు 172 మంది విద్యార్థులు నమోదు అయ్యారని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించాలి

**హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి**

హనుమకొండ సూర్య ప్రతినిధి ,అక్టోబర్ 10, మేజర్ న్యూస్: జిల్లాలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోళ్లు త్వరగా ప్రారంభించాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ.వెంకట్ రెడ్డి అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో సెర్ప్, డిఆర్డిఏ ఆధ్వర్యంలో ఖరీఫ్-2025 -26 సీజన్ కు సంబంధించి ధాన్యం కొనుగోలుపై ధాన్యం కొనుగోలు కమిటీ ప్రతినిధులు, సీసీలు, ఏపీఎం లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.సమావేశానికి అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా నిర్వహించాలన్నారు. వ్యవసాయ





అధికారులు జారీ చేసిన టోకెన్ కలిగిన రైతుల వద్ద మాత్రమే ధాన్యం కొనుగోలు చేయాలని, ప్రతి కొనుగోలు కేంద్రం వారు సక్రమంగా పుస్తక నిర్వహణ చేయాలని ఆదేశించారు. అదేవిధంగా టోకెన్ ఇచ్చిన రైతులకు మాత్రమే గన్నీ బ్యాగులను ఇవ్వాలని పేర్కొన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో కనీస సౌకర్యాలు అయిన త్రాగునీరు, నీడ కొరకు షెడ్డు, కరెంటు, లైట్ సౌకర్యము, మహిళా రైతుల కొరకు తాత్కాలిక మరుగుదొడ్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పిపిసి కేంద్రానికి ఇచ్చిన ప్యాడీ క్లీనర్లను అన్నిటిని వాడాలని తెలిపారు. అలాగే కమలా పూర్, హసన్ పర్తి మండలాలలో వరి కోతలు మొదలైనందున సోమవారం వరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మేన శ్రీను, అడిషనల్ డిఆర్డిఓ వెంకటేశ్వర్లు, మార్కెటింగ్ డీపీఎం రాజేంద్రప్రసాద్, జిల్లా సివిల్ సప్లై కార్పొరేషన్ మేనేజర్ మహేందర్, జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ , జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, అన్ని మండల వ్యవసాయ అధికారులు,అన్ని మండల ఏపీయం లు, సీసీలు, కొనుగోలు కమిటీ పుస్తక నిర్వాహకులు పాల్గొన్నారు.

# రామచంద్రాపురంలో వైద్య శిబిరం



## వైద్యాధికారి పవన్ కళ్యాణ్

వెంకటాపురం నూగూరు అక్టోబర్ 10 సూర్య మేజర్ న్యూస్: ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఏదిరా పరిధిలోఆలు బాకా సబ్ సెంటర్. గ్రామం రామచంద్రాపురంలో శుక్రవారం వైద్యాధికారి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో రామచంద్రాపురం ఇంటింటి మలేరియా సర్వేలో భాగంగా జ్వరంతో ఉన్న వారిని గుర్తించి వారికి రక్తపుత సేకరణ ఇంటిలో మురికి నీరు పారబోయటం కాలువలో తిమోపాస్ మందు పోయటం జరిగింది వైద్య శిబిరం నిర్వర్తించి మలేరియా నిర్ధారణ పరీక్షలు ఆర్డిటిని నిర్వహించడం జరిగింది వారికి నెగిటివ్గా నిర్ధారణ చేశారు గర్భవతులు. శిబిరంలో పరీక్షించుకున్న వారు 52 గర్భవతులు 12 బాలింతలు ఆరు క్షయ వ్యాధిగ్రస్తులు రెండు మధుమేహం 10. రక్త పోటు 16 మలేరియా రక్త పూత మూడు నిర్ధారణ పరీక్షలు మూడు బాలింతలు పరీక్షించి వారికి ఆరోగ్య ఆరోగ్య సలహాలు సూచనలు కొన్ని జాగ్రత్తలు తెలిపారు క్షయ. మధుమేహం . రక్తపోటు వారికి నెలసరి మందులు తప్పనిసరిగా వాడాలనవ్యాధులు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని గ్రామస్తులకు వైద్యాధికారి తెలియపరచడం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న వారు వైద్యాధికారి పవన్ కళ్యాణ్ హెచ్ ఇ ఓ కోటిరెడ్డి హెల్త్ అసిస్టెంట్ భూపతి. ఏఎన్ఎం ధనలక్ష్మి .



ఆశ కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.





# ఆర్డీవో కార్యాలయంలో ఘనంగా ఆర్టీఐ డే

స్టేషన్ ఘనపూర్, అక్టోబర్ 10,మేజర్ న్యూస్(సూర్య): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు సమాచార హక్కు చట్టం -2005 వేడుకలలో భాగంగా స్టేషన్ ఘనపూర్ రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో ఆర్డీవో డి.యస్.వెంకన్న అన్ని శాఖల డివిజన్ స్థాయి అధికారులతో కలిసి సమాచార హక్కు చట్టం -2005 వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ముఖ్య ఉద్దేశం భారత పౌరులకు ఇది ప్రభుత్వ అధికారిక కార్యాకలాపాల్లో జవాబు దారితనం, పారదర్శకతను ఇస్తుందని వివరించారు.ఈ చట్టం అమలు చేటడంలో జనగామ జిల్లా ముందంజలో ఉందని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలంగాణ రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా అవార్డు తీసుకున్న సందర్భంగా వారికి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అన్ని శాఖల డివిజన్ స్థాయి అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# బీసీ రిజర్వేషన్ కు బీజేపీ, బిఆర్ ఎస్ పార్టీలే వ్యతిరేకం

### కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ముదురుకోళ్ల తిరుపతి



తాడ్వాయి అక్టోబర్ 10మేజర్ న్యూస్ సూర్య : బీసీ రిజర్వేషన్ కు బి ఆర్ ఎస్ బిజెపి పార్టీలే వ్యతిరేకమని కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ముదురు కోళ్ల తిరుపతి అన్నారు .శుక్రవారం లింగాలలో ఆయన మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పెంచే బిల్లు ను బీజేపీ బిఆర్ ఎస్ పార్టీ లు కుమ్మక్కు అయి అడ్డుకుంటున్నాయి అని బీసీ లు ఎదగడం ఆ పార్టీ లకు ఇష్టం లేదని వచ్చే స్థానిక సంస్థ ఎన్నికలలో ఓట్ల ద్వారా బుద్ది చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వంకు అండగా నిలవాలి. గతంలో ఏ ప్రభుత్వం 42 శాతం పై రిజర్వేషన్ కల్పించడంలో ప్రభుత్వాలు విపాలయ్యాయని కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్లు తెచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని బీసీల ఎదుగుదలను ఓర్వలేకనే అడ్డుకున్నాయని ఆయన అన్నారు. ఇప్పటికైనా బీసీలు ఏకమై రిజర్వేషన్ సాధించుకోవాలని ఆయన తెలిపారు.


# వినయ్ కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



కాటారం, అక్టోబర్ 10, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు పంతకాని వినయ్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించారు. శుక్రవారం వినయ్ దశదిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు గద్దె సమ్మిరెడ్డి, మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య హాజరయ్యారు. వినయ్ చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో భూపెల్లి రాజు, కుమ్మరి రమేష్, ఆత్మకూరి కుమార్ యాదవ్, మారుపాక రాజేంద్రప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు రిజర్వేషన్ కల్పించడంలో బీజేపీ,బిఆర్ఎస్ పార్టీ లకు ఇష్టం లేదు

### ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొల్లు రమేష్ ముదిరాజ్



తాడ్వాయి అక్టోబర్ 10మేజర్ న్యూస్ సూర్య: బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తే బీజేపీ బిఆర్ఎస్ పార్టీ లు ఓర్చుకోవడం లేదని ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొల్లు రమేష్ ముదిరాజ్ అన్నారు. బీసీలకు జనాభా ప్రకారం విద్య,ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికల్లో వాటా కల్పిస్తే ఓర్చుకోలేని పార్టీలు బి.ఆర్.ఎస్,బీజేపీ పార్టీలు అని ప్రజలు వాటికి త్వరలో బుద్ధి చెప్తారు అని బీసీలకు 42శాతం రిజర్వేషన్ స్థానిక సంస్థల్లో కల్పిస్తూ ఎన్నికలకు వెళ్ళాలని నిర్ణయం తీసుకోవడం రేవంత్ రెడ్డి దార్శనికతకు నిదర్శనం.బీసీలకు సమాన వాటా కల్పించాలనుకోవడం తప్ప బీసీలకు రాజకీయ పదవులు దక్కాలని కోరుకోవడం రేవంత్ రెడ్డి గారిది తప్పా. ఎరాష్ట్ర ప్రభుత్వం బీసీలకు రాజకీయ వాటా కావాలని గవర్నర్ గారిని కోరితే ఎందుకు ఆమోదం తెలపలేదు.బీజేపీ పార్టీ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారే బీసీ అని చెప్పి ఇప్పుడు బీసీలకు రాజకీయ వాటా ఎందుకు కల్పిస్తలేదు.ఇకనైనా బీసీల కొరకు పోరాడిన ఏకైక వ్యక్తి రేవంత్ బీసీ సంక్షేమం కోసం కొత్త ఆవిష్కరణలతో నిర్ణయాలు తీసుకున్న వ్యక్తి రేవంత్ రెడ్డి.ఇకనైనా బీజేపీ, బి.ఆర్.ఎస్.పార్టీలు తమ డ్రామాలను ఆపాలని హెచ్చరించారు.

# ఇంటింటికి కాంగ్రెస్ బాకీకార్డులు పంపిణీ చేయాలి

### స్థానిక ఎన్నికల్లో బీ.ఆర్.ఎస్ అభ్యర్థులను గెలిపించాలి

### మాజీ జడ్పీటీసీ పోలీస్ ధర్మారావు

గీసుగొండ అక్టోబర్ 10 మేజర్ న్యూస్ (సూర్య): అమలుకు నోచుకొని హామీలిచ్చి ప్రజలను మోసగించిన కాంగ్రెస్ కు ప్రజలు బుద్ధి చెప్పాలని మాజీ జెడ్పీటిసి పోలీస్ ధర్మారావు అన్నారు.శుక్రవారం మండలంలోని కోనయమాకుల గ్రామంలో మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి ఆదేశాల మేరకు బీ.ఆర్.ఎస్ నాయకులు ప్రతి ఇంటికి కాంగ్రెస్ బాకీ కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వాగ్దానాలతో ప్రజలకు లక్షలాది రూపాయలు బాకీ పడ్డారన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసగించిందని ఆరోపించారు. బీఆర్ఎస్ కార్యకర్తలు బాకీ కార్డులను ఇంటింటికీ పంపిణీ చేయాలని పిలుపునిచ్చారు. రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ మోసాలను ఎండగట్టి బీ.ఆర్.ఎస్ అభ్యర్థులను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి వేణుగోపాల్,మండల నాయకులు బోడకుంట్ల ప్రకాష్,జైపాల్ రెడ్డి,గుర్రం రఘు,ముంత రాజయ్య, మండల యూత్ అధ్యక్షుడు శిరిసే



శ్రీకాంత్,కోట ప్రమోద్,దనుంజయ్,సంతోష్, రాజేశ్వర్ రావు,మార్గం రాజు,రంగారావు, అల్లఉద్దీన్ మరియు స్థానిక కార్యకర్తలు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

# బీసీల రిజర్వేషన్లపై హైకోర్టు స్టే బీజేపీ తప్పిదమే




ములుగు టౌన్, అక్టోబర్ 10, మేజర్ న్యూస్ సూర్య : తెలంగాణ రాష్ట్రంలో

### సిపిఐ మండల కార్యదర్శి ముత్యాల రాజు

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లుపై హైకోర్టు స్టే ఇవ్వడం బీజేపీ పార్టీ నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమని సిపిఐ ములుగు మండల కార్యదర్శి ముత్యాల రాజు అన్నారు. ములుగు మండలంలోని భారత కమ్యూనిస్టు పార్టీ కార్యాలయంలో సీనియర్ నాయకుడు ఇంజం కొమురయ్య అధ్యక్షతన జరిగిన పార్టీ మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర శాసనసభలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లును ఆమోదించి కేంద్రానికి పంపినా, నేటి వరకు కేంద్ర బీజేపీ ప్రభుత్వం దాన్ని ఆమోదించకపోవడం కేంద్రం బీసీల పట్ల చూపుతున్న నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా వాడుకుంటూ మోసం చేస్తుందని ఆయన తీవ్రంగా విమర్శించారు. బీసీల హక్కుల కోసం కేంద్ర బీజేపీకి తగిన బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల కమిటీ సభ్యులు మంకిడి కృష్ణ, మామిడి నటరాజ్, బుడిమే సదయ్య, శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ పౌష్టికాహారం తీసుకోవాలి: సిడిపిఓ డెబోరా



రాయపర్తి, అక్టోబర్ 10(మేజర్ న్యూస్ సూర్య):ప్రతి ఒక్కరూ పౌష్టికాహారం తీసుకోవాలని,పౌష్టికాహారం తోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని సిడిపిఓ డేబోరా అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో పోషణ మాసం కార్యక్రమం నిర్వహించి సామూహిక శ్రీమంతాలు, అన్నప్రసన్న, అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ డేబోరా మాట్లాడుతూ గర్భిణులు బాలింతలు చిన్నారులు, అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పోషకాహారాన్ని తీసుకొని పోషకాహార లోపాన్ని నివారించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు మాధవి లత, విజయలక్ష్మి, చంద్రకళ,లలిత, బ్లాక్ కోఆర్డినేటర్ అనిత, అంగన్వాడీ టీచర్లు కృష్ణవేణి, విజయ రాణి, చంద్రకళ, శశిరేఖ,కవిత, తదితరులు పాల్గొన్నారు.



## ప్రొఫెసర్ నవీన్ కుమార్ జన్మదినం సందర్భంగా స్టడీ మెటీరియల్ పంపిణీ



గణపురం అక్టోబర్ 10 మేజర్ న్యూస్ సూర్య: కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ పోషకులు, గోశాల నిర్మాణ, నిర్వహణ దాతలు జగిత్యాల వైద్య కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ కోడూరు నవీన్ కుమార్ జన్మదినం సందర్భంగా ఆల్ ఇన్ వన్, మోడల్ పేపర్లను పదవ తరగతి విద్యార్థినిలకు శుక్రవారం అందజేశారు. మండల కేంద్రంలోని బీసీ బాలికల వసతి గృహంలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థినిలకు పరిరక్షణ కమిటీ గౌరవ అధ్యక్షులు మామిండ్ల మల్లికార్జున్ గౌడ్, బాలికలవసతి గృహం మేట్రిన్ జి మాధవి చేతుల మీదుగా రూ.5 వేల విలువైన స్టడీ మెటీరియల్ ను అందజేశారు. గత 20 సంవత్సరాలుగా ఆలయ అభివృద్ధిలో తన వంతు సహాయ సహకారాలు అందజేస్తున్న ప్రొఫెసర్ డాక్టర్ కోడూరు నవీన్ కుమార్ జన్మదిన వేడుకలు విద్యార్థి నిల సమక్షంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పరిరక్షణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## జస్టిస్ బిఆర్ గవాయిపై దాడి చేసినవారిని కఠినంగా శిక్షించాలి

### సిపిఎం ములుగు నేతలు




ములుగు, టౌన్, అక్టోబర్ 10, మేజర్ న్యూస్ సూర్య: భారత సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్ గవాయి పై చెప్పుతో దాడి జరగడం దేశ చరిత్రలో అత్యంత దౌర్భాగ్యకర ఘటనగా సిపిఎం ములుగు మండల నాయకులు రత్నం ప్రవీణ్ పేర్కొన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద కొర్ర రాజు అధ్యక్షతన నిర్వహించిన నిరసన కార్యక్రమంలో రత్నం ప్రవీణ్ మాట్లాడుతూ ఈ దాడికి పాల్పడిన న్యాయవాది రాకేష్ కిషోర్ వ్యక్తిగతంగా కాకుండా ఆర్ఎస్ఎస్ పథకం ప్రకారం, బీజేపీ ప్రభుత్వ అల్లరిలో జరిగిందని తెలిపారు. అంతే కాక, ఇప్పటి వరకు దాడి చేసిన వ్యక్తిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ప్రభుత్వం అంతరంగం కలిగినట్లు ఉన్నందున, జస్టిస్ గవాయి భద్రతకు ప్రమాదం ఏర్పడిందని రత్నం ప్రవీణ్ తెలిపారు. ఆయనల ప్రకారం, రాకేష్ కిషోర్ ను వెంటనే అరెస్ట్ చేసి, కఠినంగా శిక్షించాలి. అతడి బార్ కౌన్సిల్ సభ్యత్వం రద్దు చేసి, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ చట్టం ప్రకారం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కొర్ర రాజు, గొంది సాంబయ్య, కలవల రవీందర్, చంటి నాయకులు, చందర్ రాజు, మోహన్, ప్రదీప్, కార్తీక్, పాణి, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నాయకులు చిల్లర రాజకీయాలు మానుకోవాలి



స్టేషన్ ఘనపూర్, అక్టోబర్10,మేజర్ న్యూస్(సూర్య): బీఆర్ ఎస్ నాయకులు బస్భవన్ వద్ద బస్సులు అడ్డుకోవడం దారుణమని కాంగ్రెస్ పార్టీ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జ్ కొలిపాక సతీష్ విమర్శించారు.శుక్రవారం స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలో సతీష్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో ఆర్టీసీ ఉద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్నారనిగుండె పోటుతో ప్రాణాలు కోల్పోయారనిఇవన్నీ మర్చిపోయి ఇప్పుడు బస్భవన్ వద్ద బస్సులను అడ్డుకోవడం సిగ్గు చేటన్నారు.గత 10సంవత్సరాలు అధికారంలో ఉన్న కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ఆర్టీసీ కార్మికులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నారో ప్రజలు మర చిపోలేదన్నారు. ఆర్టీసీ కార్మికులు తమ హక్కుల కోసం పోరాడితే వారిని ఉద్యోగాల నుండి తీసేస్తామని బెదిరింది ఎవరో అందరికీ తెలిసిన విషయమే అని అన్నారు. ఆర్టీసీని ప్రైవేట్ పరం చేద్దామని యత్నించి, 48 వేల మంది ఉద్యోగులను రోడ్డున పడేసేందుకు కుట్ర చేసింది గత బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆందోళన చేసిన కార్మికులపై కేసులు పెట్టి మహిళా ఉద్యోగులను వారి పిల్లలతో సహా పోలీసు స్టేషన్ లో కూర్చోబెట్టిన ఘనత కేసీఆర్ దని ఎద్దేవా చేశారు. ఆ బాధలు ఇప్పటికీ కార్మికుల మనసుల్లో మిగిలి ఉన్నాయన్నారు. వారి పాలనలో ఆర్టీసీ ఉద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్నారని గుండె పోటుతో ప్రాణాలు కోల్పోయారన్నారు. ఇవన్నీ మర్చిపోయి ఇప్పుడు బస్ భవన్ వద్ద అడ్డుకునే కార్యక్రమాలు చేయడం హాస్యాస్పదమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సీఎం రేవంత్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో ఆర్టీసీ పున రుద్ధరణ దిశగా పలు చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నారని తెలి పారు. మహిళలకు ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం, ఎలక్ట్రిక్ బస్సుల ప్రవేశపెట్టడం, 2 వేల మంది నిరుద్యోగులకు కండక్టర్ పోస్టుల నియామకం, 1,300 డ్రైవర్,శ్రామిక పోస్టుల రిక్రూట్మెంట్, మూడు కొత్త బస్ డిపోల మంజూరీలు కాంగ్రెస్ పాలనలోనే సాధ్యమయ్యాయని పేర్కొన్నారు.ఇప్పటికైనా బీఆర్ఎస్ నాయకులు చిల్లర రాజకీయాలు మానుకొని అభివృద్ధికి సహకరించాలని సతీష్ కోరారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా నియోజకవర్గ నాయకులు మామిండ్ల శ్రీనివాస్,గట్టు కోటేశ్వర్,నక్క పాపయ్య,గట్టు సురేందర్,గట్టు ఎల్లయ్య, జంపాల శ్రీకాంత్ ,శ్రీనివాస్ తాళ్లపల్లి కుమార్,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# తప్పుడు ప్రచారాలపై చర్యలు తీసుకోండి

## ఎస్పీకి పోదెం వీరయ్య ఫిర్యాదు



ములుగు టౌన్, అక్టోబర్ 10, మేజర్ న్యూస్ సూర్య : తనపై సోషల్ మీడియాలో తప్పుడు వార్తలు ప్రచారం చేసిన ఘటనపై మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, భద్రాద్రి కొత్తగూడెం కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పోదెం వీరయ్య ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ పి.శబరీష్ కు ఫిర్యాదు చేశారు. కొంతమంది సోషల్ మీడియా కార్యకర్తలు తనపై తప్పుడు మరియు కల్పిత వార్తా కథనాన్ని తయారు చేసి ములుగు జిల్లా పరిధిలోని వివిధ సోషల్ మీడియా ప్లాట్ఫారమ్లలో గురువారం విస్తృతంగా ప్రచారం చేశారన్నారు. ఆ వార్తలో ప్రస్తావించిన అంశాలపై తాను ఏ జర్నలిస్టుతో మాట్లాడలేదన్నారు. ఈ వార్తా కంటెంట్ పూర్తిగా నిరాధారమైందని, దురుద్దేశ పూర్వకమైనదన్నారు. తన ప్రతిష్టను దెబ్బతీయడం కోసమే కాకుండా మీడియాతో తనకున్న స్నేహపూర్వక సంబంధాన్ని చెడగొట్టడమే లక్ష్యంగా కనిపిస్తోందని వెల్లడించారు. వచ్చిన వ్యాసం ఏ గుర్తింపు పొందిన పత్రికలోనూ ప్రచురించబడలేదని, ఎడిటోరియల్ వివరాలు కూడా లేకుండా సోషల్ మీడియాలో పోస్టు చేయడం ద్వారా ప్రజలను తప్పుదారి పట్టించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. తప్పుడు వార్తలను సృష్టించి, ప్రచారం చేసిన వ్యక్తులను గుర్తించి చట్టరిత్యా కఠిన చర్యలు తీసుకోవాలని పోదెం వీరయ్య పోలీసులను కోరారు. ఇలాంటి చర్యలు వ్యక్తిగత ప్రతిష్టతోపాటు ప్రజా ప్రతినిధులు, మీడియా మధ్య నమ్మకాన్ని దెబ్బతీసే ప్రమాదం ఉందన్నారు.

# బిసి రిజర్వేషన్లు కాంగ్రెస్ ప్రభుత్వ డ్రామా

జఫర్ గడ్, అక్టోబర్ 10 మేజర్ న్యూస్ సూర్య: బీసీ రిజర్వేషన్లు అమలు చేస్తామంటూ కాంగ్రెస్ ప్రభుత్వం డ్రామా చేస్తుందని బిఆర్ఎస్ బిసి మండల కోఆర్డినేటర్ కోత్వాల కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ అత్యవసర సమావేశాన్ని గ్రామ శాఖ అధ్యక్షుడు సింగారపు శ్రీధర్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ దేశాన్ని రాష్ట్రాన్ని 55 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలపై ప్రేమ ఉంటే ఎప్పుడో బీసీ రిజర్వేషన్లు అమలు చేసేదని ఆయన అన్నారు. కేవలం స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటమి భయంతోనే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామంటూ కాంగ్రెస్ ప్రభుత్వం నాటకం ఆడిందని ఆయన తెలిపారు జీవో 9 న్యాయస్థానంలో కొట్టివేస్తారని తెలిసిన ప్రజలలో సానుభూతి కోసం ప్రతిపక్షాలను బదినాము చేయడం కోసం ఎన్నికల జీవో జారీ చేసిందని ఆయన విమర్శించారు. చిత్తశుద్ధి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉంటే ఎన్నికల హామీలతో పాటు కాంగ్రెస్ కేంద్ర నాయకత్వం ఢిల్లీలో పోరాటం చేసి 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ నెంబర్ ఎండి నజీర్, మాజీ వార్డ్ సభ్యులు మాత రాశి రమేష్, ఎస్సీ సెల్ నాయకులు ఇల్లందల రాజు, కాట కృష్ణ తదితరులు పాల్గొన్నారు


# బాధిత కుటుంబాలను పరామర్శించిన నాయిని శ్రీనివాస్



కాటారం, అక్టోబర్ 10, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండల కేంద్రంలో ఇటీవల మరణించిన కుటుంబాలను కాటారం తాజా మాజీ ఉప సర్పంచ్ నాయిని శ్రీనివాస్ పరామర్శించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో సబ్ స్టేషన్ పల్లికి చెందిన మాచర్ల మల్లేష్, కాటారం గ్రామానికి చెందిన పంతకాని వినయ్ మృతి చెందారు. శుక్రవారం మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. నాయిని శ్రీనివాస్ వెంట గడ్డం కొమురయ్య, కుర్ర శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# దుద్దిళ్ళ కృషి తో ట్రాన్స్ ఫార్మర్ రిపేర్ సెంటర్ మంజూరు

## కృతజ్ఞతలు తెలిపిన మాజీ ఎంపిపి చింతలపల్లి మలహాల్ రావు



మల్హార్, అక్టోబర్ 10 మేజర్ న్యూస్ సూర్య : విద్యుత్ బోరు బావుల మీద ఆధారపడి పంటలు సాగు చేస్తున్న మల్హార్ రావు మండల రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని మండలంలోని కొయ్యూరు గ్రామంలో(ఎస్పీఎం) ట్రాన్స్ఫార్మర్ మరమ్మతుల సెంటర్ ను ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మంజూరు చేసినట్లు మాజీ ఎంపిపి చింతలపల్లి మలహాల్ రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మలహాల్ రావు మాట్లాడుతూ ట్రాన్స ఫార్మర్ చెడి పోయి రోజుల తరబడి వాటి మరమ్మతులు కాకుండా రైతులు దూరప్రాంతమైన కాటారం జంగేడు రేగొండ చిట్యాల వెళ్ళాల్సి వస్తుందని ఇట్టి విషయాన్ని ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెల్లడంతో సంబంధిత అధికారులతో మాట్లాడి కొయ్యురులో ట్రన్స్ ఫార్మర్ (ఎస్సీఎం) మరమ్మతుల సెంటర్ మంజూరు చేసినట్లు తెలిపారు.మండలానికి ట్రాన్స్ ఫార్మర్ రిపేర్ సెంటర్ మంజూరు పట్ల మాజీ ఎంపిపి చింతలపల్లి మలహాల్ రావు హర్షం వ్యక్తం చేస్తూ రైతుల పక్షాన మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మాజీ వార్డు సభ్యున్ని పరమార్షించిన ఫాక్స్ చైర్మన్ ఇప్ప మొండయ్య



మల్హార్, అక్టోబర్ 10 మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆకుల శ్రీనివాస్ ఇటివల బైక్ ప్రమాదంలో గాయపడగా విషయం తెలుసుకున్న తాడిచెర్ల పిఎసిఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య శుక్రవారం వారి నివాసానికి వెళ్లి పరమార్షించారు. ప్రస్తుత ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. త్వరగ కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీసీల కోసం పోరాడిన ఏకైక సీఎం రేవంత్ రెడ్డి




**బిజెపి,టిఆర్ఎస్ అసత్యపు ఆరోపణలు మానుకోవాలి**

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్ ముదిరాజ్**

తాడ్వాయి అక్టోబర్ 10మేజర్ న్యూస్ సూర్య : బీసీల కోసం 42% రిజర్వేషన్ కల్పించుట కొరకు పోరాడిన ఏకైక సీఎం రేవంత్ రెడ్డి అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్ ముదిరాజ్ అన్నారు.మండల కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూబీసీలకు జనాభా దామాషా ప్రకారం విద్య, ఉద్యోగ,స్థానిక సంస్థల ఎన్నికల్లో వాటా కల్పిస్తే ఓర్చుకోలేని పార్టీలు బిఆర్ఎస్,బిజేపీ పార్టీలు అని అన్నారు.బీసీలకు 42% రిజర్వేషన్ స్థానిక సంస్థల్లో కల్పిస్తూ ఎన్నికలకు వెళ్ళాలని నిర్ణయం తీసుకోవడం రేవంత్ రెడ్డి దార్శనికతకు నిదర్శనం అన్ని వర్గాలకు సమన్యాయం చేయాలని రేవంత్ రెడ్డి చేస్తున్న పోరాటానికి అందరూ సెల్యూట్ చేయాలని కోరారు. బీసీలకు సమాన వాటా కల్పించాలనుకోవడం తప్పా అని బీఆర్ఎస్, బీజేపీ పార్టీలను డిమాండ్ చేశారు.బీసీలకు రాజకీయ పదవులు దక్కాలని కోరుకోవడం రేవంత్ రెడ్డి తప్పా, రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు రాజకీయ వాటా కావాలని గవర్నర్ గారిని కోరితే ఎందుకు ఆమోదం తెలపలేదు,బీజేపీ పార్టీ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారే బీసీ అని చెప్పి ఇప్పుడు బీసీలకు రాజకీయ వాటా ఎందుకు కల్పిస్తలేదు అని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మీద విరుచుకుపడుతున్న బి.ఆర్.ఎస్.పార్టీ బీజేపీ ఆమోదం తెలుపలేదు అని ఎందుకు ప్రశ్నించట్లేదు ఎద్దేవా చేశారు.ఇకనైనా బీసీల కొరకు పోరాడిన ఏకైక సీఎం రేవంత్ రెడ్డి మాత్రమే అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ సొసైటీ చైర్మన్ పులి సంపత్,మండల ఉపాధ్యక్షులు ఇప్ప నాగేశ్వర్ రావు,మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండీ ముజఫర్, మాజీ సర్పంచ్ ఇర్ప సునీల్ దొర, సహకార సంఘం మాజీ చైర్మన్ పాక సాంబయ్య,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు వావిలాల రాంబాబు,సింగిల్ విండో డైరెక్టర్లు యానాల సిద్ది రెడ్డి,రంగర బోయిన జగదీష్, గ్రామ కమిటీ అధ్యక్షులు పాక రాజేందర్,మండల నాయకులు మొక్క దుర్గయ్య , తుమ్మల మల్లేష్ ,శ్రీ రాం,ఎండీ రహమాన్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ బాకీ కార్డులను పంపిణీ చేసిన బిఆర్ఎస్ నాయకులు

వాజేడు అక్టోబర్ 10 మేజర్ న్యూస్ సూర్య :మండలం గుమ్మడిదొడ్డి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు చర్ల (నుగూర్) మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బోదెబోయిన బుచ్చయ్య మండల అధ్యక్షుడు పెనుమాళ్ల రామకృష్ణ రెడ్డి అద్వర్యంలో కాంగ్రెస్ బాకీ కార్డులు పంపిణి చేసారు. కాంగ్రెస్ పార్టీ నమ్మించి మోసం చేసిన ఆరు గ్యారంటీలు,హమీలు అమలు చేస్తాము అని చెప్పి ఓట్లు దండుకోని అధికారం లోకి వచ్చి 22 నెలలు గడిసిన అమలు చెయ్యకపోవడంతో నాటి నుండి నేటి వరకు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు బాకీ పడ హమీలను ఎండగడుతూ గ్రామంలో ఇంటికి బాకీ కార్డులు పంపిణి చెయ్యడం జరిగిందన్నారు .అలాగే హమీలతో పాటు 42%శాతం బి సి రిజిస్ట్రేషన్లు హమలు చేస్తామని కళ్ళబొళ్ళు మాటలు చెపుతూ స్థానిక సంస్థల ఎన్నికలు జరగకుండా సి ఎం రెవంత్ రెడ్డి అడ్డుపడుతున్నా దని అన్నారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ మండల గుమ్మడిదొడ్డి గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ పాయం జయలక్ష్మి, మండల నాయకులు పాయం జానకి రమణ, నాంపల్లి లక్ష్మి నారాయణ మొడెం నాగరాజు ,సంజీవరణి, ముత్తెబోయిన గిరిబాబు మరియు మహిల కార్యకర్తలు నాయకలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**సఖిసెంటర్ చట్టాలపై అవగాహనా కార్యక్రమం**

వర్ధన్నపేట అక్టోబర్ 10 మేజర్ న్యూస్ సూర్య: మహిళలు వృద్దులు పిల్లలు ప్రభుత్వం అందించే సేవలపై, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సఖి సెంటర్ లీగల్ కౌన్సిలర్ శోభారాణి అన్నారు. శుక్రవారం వర్ధనపేట మండలం, చెన్నారం గ్రామం లో మహిళలకు సఖి సెంటర్ వరంగల్ వారు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా సఖి సెంటర్ లీగల్ కౌన్సిలర్ శోభరణి మాట్లాడుతూ. మహిళా, శిశు, దివ్యాంగుల, , వయోవృద్ధులశాఖ అధ్వర్యం లో సఖి సెంటర్, పనిచేస్తాయని ,మహిళలకు , పిల్లలకు, వృద్ధులకు అందించే సేవలు వివరిస్తూ మహిళల,







బాలికల రక్షణ , భద్రత కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సఖి సెంటర్లను నడిపిస్తున్నాయని తద్వారా బాధిత మహిళలకు కౌన్సిలింగ్ పోలీస్, సహాయము, న్యాయ సహాయము, వైద్య సహాయము, తాత్కాలిక వసతి వంటి సేవలను ఉచితంగా 24 గంటలు అందుబాటులో ఉంటూ అందిస్తామని , అత్యవసర పరిస్థితుల్లో బయటకు రాలేని మహిళలు మహిళ హెల్ప్ లైన్ 181 కాల్ చేసినట్లయితే రెస్క్యూ చేయడం జరుగుతుందని తెలిపారు. ఆపదలో ఉన్న బాలలను రక్షించడానికి చైల్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 గురించి , బాల్యవివాహల నిరోధక చట్టం, ఫోక్సో చట్టం, పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సి సి రమాదేవి, వివోఏ జ్యోతి, మహిళలు, పాల్గొన్నారు. .

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

## మండల స్థాయి పాఠశాల క్రీడలు ప్రారంభం
## మండల విద్యాశాఖ అధికారి శ్రీదేవి





దంతాలపల్లి,అక్టోబర్ 10 మేజర్ న్యూస్ (సూర్య): క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని మండల విద్యాశాఖ అధికారి శ్రీదేవి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు వేణు మాధవరెడ్డి అధ్యక్షతన అండర్ 14, అండర్ 17 విభాగాలలో కబడ్డీ,ఖో- ఖో, వాలీబాల్ క్రీడలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు క్రమశిక్షణ అలవడుతుందన్నారు. విద్యతో పాటు అన్ని క్రీడల్లో విద్యార్థులు ప్రతిభను చాటాలన్నారు. ఉన్నత విద్యలో రిజర్వేషన్లు పొందే అవకాశం ఉంటుందని చెప్పారు.క్రీడల్లో రాష్ట్ర,అంతర్జాతీయ స్థాయిలో రాణించినట్లయితే ఉద్యోగ అవకాశాలు పొందవచ్చు అన్నారు. మండలంలోని వివిధ పాఠశాల నుండి 200 మంది విద్యార్థులు క్రీడా పోటీల ఎంపికలో పాల్గొన్నారు. కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయురాలు శ్రీదేవి,స్టాప్ సెక్రెటరీ సురేందర్ గుప్తా,మండల ఎస్జిఎఫ్ఐ సెక్రెటరీ ఎనగండ్ల నాగిరెడ్డి,ఫిజికల్ డైరెక్టర్ సాయికుమార్,వ్యాయామ ఉపాధ్యాయులు అనిల్,కృష్ణ పాల్గొన్నారు.



# పార్థివదేహానికి నివాళులు కుటుంబానికి పరామర్శ



దేవరుప్పుల అక్టోబర్ 10 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండలంలోని కామారెడ్డిగూడెం గ్రామానికి చెందిన దుద్దుల సాయిమల్లు గౌడ్ (70) మరణించగా శుక్రవారం వారి పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేసిన బీఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎల్లబోయిన గిరి యాదవ్ కార్యదర్శి తాల్లపెల్లి మహేష్ మాజీ సర్పంచ్ చింత సోమయ్య ఉప సర్పంచ్ మరాఠీ క్రిష్ణ సీనియర్ నాయకులు బిల్లా యాదవ రెడ్డి ఓడపల్లి రవి చింత పరుశరాములు బెజాటి సోమయ్య మోలుగురి మహేష్ కంచర్ల భాస్కర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# 42 శాతం రిజర్వేషన్ పేరుతో
# బీసీల గొంతు కోసిన కాంగ్రెస్

- బీసీలను అడ్డుపెట్టుకొని రాజకీయ పబ్బం గడపాలని చూస్తున్న కాంగ్రెస్
- బీసీలకు కాంగ్రెస్ పై పూర్తిగా నమ్మకం పోయింది
- బీఆర్ఎస్ జిల్లా నాయకులు అల్లం ప్రదీప్ రెడ్డి



దేవరుప్పుల అక్టోబర్ 10 మేజర్ న్యూస్ (సూర్య): ఎలక్షన్లలో గెలవలేక ఇచ్చిన హామీలు అమలు చేయడం చేతకాక ప్రజల దగ్గరకు వెళ్లి ఓట్లు అడగడం కోసం కాంగ్రెస్ పార్టీ ఆడిన డ్రామా రాష్ట్ర శాసనసభకు లేని అధికారాన్ని పార్లమెంటులో చేయాల్సిన చట్టాన్ని రాష్ట్ర శాసనసభలో చేసి రాష్ట్రంలో ఉన్న 56 శాతం బీసీలను తప్పుదోవ పట్టించిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందని బీఆర్ఎస్ జిల్లా నాయకులు అల్లం ప్రదీప్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ బిల్లును అమలుపరిచే క్రమంలో రాజ్యాంగపరమైన అవాంతరాలు ఉంటాయని తెలిసి కూడా కాంగ్రెస్ పార్టీ ఒక రక్తి కట్టించే డ్రామాను నడిపించింది ఈ రాష్ట్రంలో ఏబిసి కూడా రాజ్యాంగబద్ధంగానే రిజర్వేషన్ అమలు కావాలని కోరుకున్నాడు. కానీ 42 శాతం బీసీ బిల్లు అనేది కాంగ్రెస్ పార్టీ తమ సొంత వ్యవహారం లాగా నడిపించి తెలంగాణ ప్రజలను తప్పుదోవ పట్టించింది దానికి తగ్గ మూల్యం చెల్లించుకుంది కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రెండు సంవత్సరాలు అయినా స్థానిక సంస్థల ఎలక్షన్లు పెట్టకుండా గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల చేయకుండా ప్రజలకు ఏదో చేస్తామని భ్రమలో ఉంచి రాజకీయ పబ్బం గడుపుకునే ప్రయత్నం బీసీలను అడ్డం పెట్టుకొని చేసింది. ఫలితంగా తెలంగాణ రాష్ట్రంలో ఉండే బీసీలందరూ నష్టపోవాల్సి వచ్చింది తాము మాత్రమేదో చేసినట్టు ప్రగల్భాలు పలికి ప్రతిపక్ష పార్టీల మీద నెట్టే ప్రయత్నం కాంగ్రెస్ పార్టీ కుటిల రాజకీయాలకు నిదర్శనం తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బీసీలు ఎవరు కూడా కాంగ్రెస్ పార్టీని నమ్మకూడదని తెలంగాణలో ఉన్న రాష్ట్రంలో బీసీలకు న్యాయం జరగాలి అంటే పార్లమెంట్ చట్టం ద్వారానే అవుతుందనే విషయాన్ని బీసీ సోదరులందరూ గమనించాలని విజ్ఞప్తి చేస్తున్నాం ఈ దేశంలో 50 ఏళ్ల దాదాపు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఏనాడు బీసీల గురించి పట్టించుకోని కాంగ్రెస్ పార్టీ, ఎలక్షన్లు రాగానే ప్రజలను భ్రమల్లో ఉంచుదాం అనే చిల్లర ప్రయత్నం విఫలమైంది ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు చిత్తశుద్ధితో పార్లమెంటులో బీసీల కోసం మాట్లాడాలని బీసీ బిల్లు తీసుకురావాలని రాజ్యాంగ సవరణ ద్వారానే బీసీలకు నిజమైన న్యాయం జరుగుతుందని గమనించి ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

# నక్క జాన్ పార్థీవ దేహానికి మాజీ ఎమ్మెల్యే నివాళులు





లింగాలఘనపూర్ అక్టోబర్ 10 మేజర్ న్యూస్ సూర్య : లింగాలఘనపూర్ మండల కేంద్రంలో గుమ్మడవెల్లి గ్రామంలో నక్క జాన్ మరణించగా స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య వారి స్వగృహానికి వెళ్లి వారి పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ కార్యక్రమంలో అందుబాటులో ఉన్న మాజీ ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పురుగుల మందు తాగి బాలుడి మృతి

- ఎస్సై పిల్లల రాజు
- బీరిశెట్టిగూడెం వాల్యా తండాలో విషాదఛాయలు



దంతాలపల్లి,అక్టోబర్ 10 మేజర్ న్యూస్ (సూర్య): పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ ఓ బాలుడు మృతి చెందినట్లు ఎస్సై పిల్లల రాజు శు క్రవారం తెలిపారు. వారు తెలిపిన వివరాలు ప్రకారం బీరిశెట్టిగూడెం గ్రామ శివారు వాల్యా తండా గ్రామానికి చెందిన బానోత్ పద్మ - నాగు దంపతుల కుమారుడు చరణ్ (12) నరసింహులపేట మండలం పెద్దనాగారం గ్రామంలోని విజ్ఞాన్ హైస్కూల్ నందు హాస్టల్లో ఉంటూ 6వ తరగతి చదువుతున్నాడని,ఇటీవల దసరా పండుగ సెలవుల సందర్భంగా ఇంటికి రావడం జరిగిందని,సెలవుల అనంతరం తిరిగి పాఠశాలలు ప్రారంభం కావడంతో తండ్రి అయిన నాగు తన కుమారుడు చరణ్ ను స్కూల్ కి వెళ్ళమనగా, అతను వెళ్ళను అని మారం చేయడం జరిగింది,అదే క్రమంలో హాస్టల్ కి పంపిస్తా అని తండ్రి అనడంతో తనని ఎలాగైనా హాస్టల్ కి పంపిస్తారు అని మనస్థాపం చెంది అదే రోజు ఉదయం 8 గంటలకు ఇంట్లో ఉన్న గుర్తు తెలియని పురుగుల మందు త్రాగగా గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం తొర్రూరులోని సాయి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ కి తరలించినారు,ఆ బాలుడు చికిత్స పొందుతూ శు క్రవారం రాత్రి 12 గంటల సమయంలో చనిపోయాడని తండ్రి నాగు ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.చరణ్ మృతితో తండాలో విషాదఛాయలు అలుముకున్నాయి. చేతికి అంది వచ్చిన కొడుకు మృతితో తల్లిదండ్రుల రోదన ప్రతి ఒక్కరిని కంటతడి పెట్టించింది.







## స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం

# రిజర్వేషన్లతోనే ఎన్నికలు నిర్వహించాలి

- బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పసునూరి నవీన్ కుమార్, మాజీ ఎంపీపీ నల్ల నాగిరెడ్డి

పాలకుర్తి అక్టోబర్ 10 మేజర్ న్యూస్ (సూర్య) : కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో కామారెడ్డి డిక్లరేషన్ లో ఇచ్చిన హామీని నిలబెట్టుకొని వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ సామాజిక వర్గానికి 42 శాతం రిజర్వేషన్లతోనే ఎన్నికల నిర్వహించాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పసునూరి నవీన్ కుమార్, మాజీ ఎంపీపీ నల్ల నాగిరెడ్డి డిమాండ్ చేశారు. శు క్రవారం పాలకుర్తి మండల కేంద్రంలోని మండల టి మండల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల జీవో 9తో నాటకం ఆడుతూ చెల్లని జీవో ఇచ్చి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మండిపడ్డారు.42 శాతం రిజర్వేషన్ ఇవ్వకుండా బీసీ కులాలు తిరగబడతారని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కుల్చుతారని హెచ్చరించారు.బీసీ బిడ్డల నోటికాడి బుక్కను గుంచుకోవద్దని, బీసీ రిజర్వేషన్లతో నయవంచన చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.ఎన్నికల్లో 6 గ్యారెంటీలతో ఒకసారి మోసం చేసి, స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందడానికి బీసీ రిజర్వేషన్లతో మరోసారి మోసం చేశారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, పార్టీ మండల ఉపాధ్యక్షుడు పాము శ్రీనివాస్,పార్టీ పాలకుర్తి పట్టణ అధ్యక్షుడు కడుదుల కరుణాకర్ రెడ్డి, మండల నాయకులు యాకుబ్ నాయక్,భానోత్ మహేందర్ నాయక్,కత్తి సైదులు,రాజు మొహమ్మద్, కోల నారాయణ, సోమనాదం, కుమారస్వామి, ఉప్పల సాయి తదితరులు పాల్గొన్నారు.



## ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ మండల నూతన కమిటీ ఏకగ్రీవం

- మండల అధ్యక్షుడిగా గోలి తిరుపతి రెడ్డి
- ప్రధాన కార్యదర్శిగా ఓడపల్లి ప్రవీణ్ కుమార్





దేవరుప్పుల అక్టోబర్ 10 మేజర్ న్యూస్ (సూర్య): ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ దేవరుప్పుల మండల శాఖ నూతన అధ్యక్షులుగా గోలి తిరుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఓడపల్లి ప్రవీణ్ కుమార్ లను ఏక గ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. శుక్రవారం ప్రాథమిక పాఠశాల సింగరాజుపల్లిలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది. ఈ సమావేశం మండల శాఖ అధ్యక్షులు అంబటి ఆంజయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. అంబటి ఆంజయ్య పదోన్నతిపై నిదిగొండ ఉన్నత పాఠశాలకు వెళ్ళగా నూతన అధ్యక్ష కార్యదర్శులను ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన జనగామ జిల్లా శాఖ అధ్యక్షులు కొల్ల మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కేవలం పిఆర్టియు తోనే సాధ్యమని పాత పెన్షన్ పునరుద్ధరణ పెండింగ్ డి.ఏ లు, పిఆర్సి సాధనతో పాటు, ఆరోగ్య కార్డులను అందించుటకు కృషి చేస్తామని, ఉపాధ్యాయులు హక్కులతో పాటు విధులు సక్రమంగా నిర్వహించి ప్రభుత్వ పాఠశాలలను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నూకల ఎల్లారెడ్డి రాష్ట్ర బాధ్యులు లక్ష్మణ్ రావు సోమరాజు శ్రీనివాస్ శోభారాణి మెతుకు రాజు జ్యోతి సుహాసిని కిరణ్ కుమార్ దిలీప్ రెడ్డి ఖాజా చంద్రశేఖర్ పాండ్య ఆంజనేయులు శివ కుమార్ శంకర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం పదోన్నతిపై వెళ్లిన అంబటి ఆంజయ్య ఖీమా లను ఘనంగా సన్మానించడం జరిగింది.

## పాత్రికేయుడి కుటుంబానికి పరామర్శ



డోర్నకల్ అక్టోబర్10: మేజర్ న్యూస్ (సూర్య) : టియుడబ్ల్యూజే(ఐజేయు) ఎలక్ట్రానిక్ మీడియా విభాగం జిల్లాకోశాధికారి,డోర్నకల్ సాక్షి టివి జర్నలిస్ట్ గండి సీతారాం తల్లి సుభద్రమ్మగారు(78) మరణించగా డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో భారస మండల నాయకులు బిక్షంరెడ్డి,విద్యాసాగర్ పాండునాయక్, వరలక్ష్మి,శరత్,మధు, రాము తదితరులు పాల్గొన్నారు

# బీసీలకు ఇచ్చిన హామీపై కట్టుబడి ఉన్న కాంగ్రెస్

- బీసీ ద్రోహులుగా మిగిలిపోయిన బీజేపీ, బీఆర్ఎస్
- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి



శాయంపేట, అక్టోబర్ 10, మేజర్ న్యూస్ సూర్య : న్యాయస్థానాల నుండి ఎలాంటి స్పందన ఉన్నా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని ఇచ్చిన హామీపై కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని కొప్పుల జోగంపల్లి పెద్ద కొడెపాక గోవిందపూర్ హుస్సేన్ పల్లి పత్తిపాక గ్రామాలలో ముఖ్య కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించారు. ఈ క్రమంలో కేంద్రం ఓటు చోరికి పాల్పడుతుందని ప్రజల సంతకాలను సేకరించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో బుచ్చిరెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ శాస్త్రీయంగా కులగణన చేసి, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని, శాసనసభలో బిల్లు పాస్ చేయించి గవర్నర్, రాష్ట్రపతికి పంపిస్తే బిజెపి అడ్డుకుందని ఆరోపించారు. అలాగే 2019 స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీల రిజర్వేషన్లను అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం 50 శాతం మించకుండా కుదించిందని అన్నారు. ఎన్నికల అనంతరం బీఆర్ఎస్ కులగనన చేసి రిజర్వేషన్లు పెంచాల్సి ఉండగా ఎందుకు పెంచలేదో బీసీలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బిజెపి, బీఆర్ఎస్ లు బీసీల వ్యతిరేక పార్టీలుగా మిగిలిపోయాయని అన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ ఓటు చోరీ చేస్తుందని, ఓటు చోరి ఆపాలంటూ రాహుల్ గాంధీ గారు చేస్తున్న ఓటు చోరీ పోరాటానికిమద్దతుగా ప్రజల వద్ద సంతకాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి మారేపల్లి రవీందర్ చిందం రవి, చిట్టి రెడ్డి రాజిరెడ్డి డిటి రెడ్డి సామల మధుసూదన్ నిమ్మల రమేష్ వైనాల కుమారస్వామి హైదర్ కుమారస్వామి వెంకట్ రాజిరెడ్డి ఏరుకొండ శంకర్ కొమ్ముల సదానందం పైడి బిక్షపతి భద్రయ్య నరేష్ రెడ్డి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాక్సింగ్ అండర్ 17 రాష్ట్రస్థాయికి ఎంపికైన గిరిజన విద్యార్థి



పాలకుర్తి అక్టోబర్ 10 మేజర్ న్యూస్ (సూర్య) : పాలకుర్తి మండలం గూడూర్ లోని గిరిజన గురుకుల పాఠశాల నుండి ఈనెల 8న జిల్లా స్థాయిలోజరిగిన బాక్సింగ్ ఎంపికలో పదవ తరగతి చదువుతున్న గుగులోతు అంకిత ఈనెల 11న హనుమకొండ నెహ్రూ స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి బాక్సింగ్ కి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రేణుక రాథోడ్ మాట్లాడుతూ మా పాఠశాలకు పేరు చేస్తున్న అంకితకు మరింత ప్రోత్సాహం కలిగిస్తామని ఆమె తెలిపారు. విద్యార్థి అంకిత గురించి మాట్లాడుతూ బాక్సింగ్ ప్రాక్టీస్ లో చాలా శ్రద్ధ పెడుతుందని పి ఈ టి సుస్మిత, పి ఈ డి సరిత తెలుపుతూ చదువులో కూడా ముందుంటుందని పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థిని అభినందించారు.

# మాజీ జెడ్పిటిసిని పరామర్శించిన మండల అధ్యక్షులు సిద్దెన రమేష్



చెన్నారావుపేట అక్టోబర్ 10 మేజర్ న్యూస్ సూర్య : గూడూరు మాజీ జెడ్పిటిసిని చెన్నారావుపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సిద్దన రమేష్ పరామర్శించారు. గూడూరు మండలం మదన పురం గ్రామానికి చెందిన లాయర్ మాజీ జెడ్పిటిసి కోడిదల సంజీవ తండ్రి రాములు మరణించారు. విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ వారి స్వ గృహానికి చేరుకొని చిత్ర పటానికిపూలమాల వేసి నివాళులర్పించారు.. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి వెంకట్ రెడ్డి ,బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్, మాజీ సర్పంచ్ సొసైటీ డైరెక్టర్ మజ్జిక రాంబాబు, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు భూక్య భాస్కర్ మాజీ వార్డు సభ్యులు మేడి సంతోష్,హంస వినోద్ తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా జాతీయ బృంద గీతాల పోటీలు



హసన్పర్తి, అక్టోబర్ 10, మేజర్ న్యూస్ (సూర్య). విద్యార్థులలో దేశభక్తిని పెంపొందిస్తూ వారిని సంస్కారవంతులుగా తీర్చిదిద్దేందుకు భారత్ వికాస్ పనిచేస్తున్న కృషి అభినందనీయమని, వరంగల్ జిల్లా విద్యాశాఖాధికారి బి. రంగయ్య నాయుడు అన్నారు. భారత్ వికాస్ పరిషత్ ఓరుగల్లు శాఖ ఆధ్వర్యంలో గురువారం జాతీయ బృందగానాల పోటీలు వరంగల్ దేశాయిపేట రోడ్ లోని నాగార్జున ప్రైమ్ స్కూల్ లో జరిగినవి. ఈ సందర్భంగా జరిగిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా హాజరైన అయన మాట్లాడుతూ.. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు విద్యతోపాటు, వివిధ రంగాలలో పరిణితి సాధించాలని అన్నారు. బి.వి.పి వరంగల్ శాఖ అధ్యక్షుడు డాక్టర్ సుధీర్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం ప్రారంభంలో ముఖ్యఅతిథిగా హాజరైన బి.వి.పి రాష్ట్ర కార్యదర్శి శివరామకృష్ణ మాట్లాడుతూ, భారత్ వికాస్ పరిషత్ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 23 బ్రాంచీలు వెయ్యి మంది సభ్యత్వం కలిగి ఉందన్నారు. పేద విద్యార్థులకు స్కాలర్షిప్ లు, రక్తహీనత గల విద్యార్థులకు అనిమియా పరీక్షలు, అంగవైకల్యం గ లవారికి కృత్రిమ ఆయావయవాల పంపిణి, విద్యార్థులకు క్విజ్ పోటీలు, దేశభక్తి పోటీలు లాంటి సేవ కార్యక్రమాల ను తాము నిర్వహిస్తున్నట్లు శివరామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాజరైన బి.వి.పి బృందగీతాల కన్వీనర్ యన్ సదశివ రెడ్డి, బివిపి జిల్లా కోఆర్డినేటర్ ప్రొఫెసర్ గుర్రపు దామోదర్, వరంగల్ జిల్లా వడప్ప అధ్యక్షులు ఆడెపు శ్యామ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ పోటీలలో 4 ప్రభుత్వ పాఠశాలలు 10 ప్రైవేట్ పాఠశాలలకు చెందిన 160 విద్యార్థులు పాల్గొన్నారు. న్యాయ నిర్నేతలుగా నితీష్ చంద్ర, డాక్టర్ కీర్తి సతీష్ కుమార్, ఏ మోహన్ రావు లు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో బి.వి.పి భాద్యులు కే సత్యనారాయణ, వెంకట్ రెడ్డి, వి.సి రామారావు, చంచల్ అగర్వాల్, కమలా మనోహర్, నాగార్జున కరస్పాండెంట్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. విజేతల వివరాలు హిందీ సంస్కృతి విభాగంలో ప్రధమ నాగార్జున ప్రైమ్ స్కూల్, ద్వితీయ ఆక్స్ఫర్డ్ హై స్కూల్, తృతీయ సెంట్ పీటర్ పబ్లిక్ స్కూల్, కన్సోలేషన్ మర్కాజి స్కూల్ గెలుచుకున్నారు. ప్రాంతీయ భాష జానపద విభాగంలో ప్రధమ నాగార్జున నాగార్జున ప్రైమ్ స్కూల్, ద్వితీయ ఆక్స్ఫర్డ్ హైస్కూల్, తృతీయ శారద హై స్కూల్, కన్సోలేషన్ సరస్వతీ విద్యాలయం గెలుచుకున్నారు.



# నాయి బ్రాహ్మణ సేవా సహకార సంఘం నూతన కమిటీ ఎన్నిక



కమలాపూర్ అక్టోబర్ 10 మేజర్ న్యూస్ సూర్య : కమలాపూర్ నాయి బ్రాహ్మణ సేవా సహకార సంఘం నూతన కమిటీని ఆ సంఘం సభ్యులు ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మొగిలిచర్ల మొగిలి, ఉపాధ్యక్షులుగా మొగిలిచర్ల రాజు, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్, కోశాధికారిగా శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా మధు, సహాయ కోశాధికారిగా ముత్యాల సతీష్, డైరెక్టర్లుగా మొగిలిచర్ల రాజేందర్, కన్నయ్య, అశోక్, కుమారస్వామి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మొగిలి మాట్లాడుతూ మా ఏకగ్రీవ ఎన్నిక సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో ఇచ్చిన బాధ్యతలను విస్మరించకుండా నాయి బ్రాహ్మణుల అభివృద్ధి కోసం ఈ సంఘం పనిచేస్తుందని తెలిపారు.

# బీసీల మాటున బడే చోటే

# బాయ్‌ల బండారం బట్టబయలు

- బీసీల 42శాతంపై బడే భాయ్ ఛోటే భాయ్ బాగోతం బట్టబయలైంది
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మొండి వైఖరికి నిదర్శనమే హైకోర్టు స్టే
- తీవ్రంగా ఖండించిన బిసి సంఘం నియోజకవర్గ యువజన నాయకుడు జంపాల రాజు

పాలకుర్తి అక్టోబర్10 మేజర్ న్యూస్ (సూర్య) : బడుగు బలహీన వర్గాల కోసమే తమ పార్టీ కృషి చేస్తుందని గప్పాలు కొట్టే కాంగ్రెస్, బిజెపి పార్టీల అసలు రంగు తెలంగాణలో బిసి42శాతం రిజర్వేషన్ అమలు చేయడంలో విఫలమవడంతో తేటతెల్లమైందని, బిసిలపై బడే భాయ్, ఛోటే భాయ్ బాగోతం హై కోర్టు స్టే ఇవ్వడంతో బట్టబయలైందని పాలకుర్తి నియోజకవర్గ బిసి సంఘం నాయకుడు జంపాల రాజు తీవ్రంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని ఖండించారు. శు క్రవారం పాలకుర్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీలం మేమెంతో మాకంత రాజకీయ, విద్య, ఉద్యోగ వాటా ఇవ్వాలని డిమాండ్ చేశారు. బిసిల కోసం మొసలి కన్నీరు కారుస్తూ పబ్బం గడుపుతున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాలు 42శాతం బిసి రిజర్వేషన్ అమలు చేయకుండా బిసిల మనోభావాలతో ఆడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బడే భాయ్ ఛోటే భాయ్ ల మధ్య ఉన్నటువంటి అసలు ప్రేమ వెలుగులోకి వచ్చేసిందని విమర్శించారు. బిసిలకు దక్కాల్సిన రిజర్వేషన్ దక్కించుకునే వరకు వెనకడుగు వేయబోమని కాంగ్రెస్ బిజెపి ప్రభుత్వాల నిజస్వరూపం చూసిన తెలంగాణ బీసీ సమాజం తమరిని త్వరలోనే గద్దె దించేందుకు సమయతమవుతున్నామని హెచ్చరించారు. బీసీల మనోభావాలను దెబ్బతీసిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను స్థానిక ఎన్నికలు ఎప్పుడు జరిగినా తప్పకుండా తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని జంపాల రాజు పేర్కొన్నారు.



## సమాచార హక్కు చట్టం వార్షికోత్సవాల్లో

# భాగంగా అవగాహన కార్యక్రమం

- సామాన్య ప్రజలకు సమాచార హక్కు చట్టం వజ్రాయుధం
- ప్రధానోపాధ్యాయురాలు తేజావత్ జయ



చెన్నారావుపేట అక్టోబర్ 10 మేజర్ న్యూస్ సూర్య : చెన్నారావుపేట మండలం, ఉప్పరపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శు క్రవారం సహ చట్టం వార్షికోత్సవాలను సమాచార హక్కు రక్షణ చట్టం సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించారు.సమాచార హక్కు చట్టం 12 అక్టోబర్ నాటికి 20 సంవత్సరాలు పూర్తి అవ్వబోతున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం వార్షికోత్సవాలు ఈ నెల 5 నుంచి 12 వరకు నిర్వహించాలని నిర్ణయించి, ఉత్తర్వులు జారీ చేసింది.ఈ నేపథ్యంలో సహ చట్టం సొసైటీ వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కల్లేపు ప్రణీత్ ఆధ్వర్యంలో పాఠశాలలో 9వ, 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు సహచట్టంపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తేజావత్ జయ మాట్లాడుతూ: సమాచార హక్కు చట్టం సామాన్య ప్రజలకు వజ్రాయుధమని పేర్కొన్నారు. ప్రభుత్వానికి మరియు ప్రజలకు వారధిగా నిలిచి సమాచారాన్ని ప్రతి పౌరులకు అందించడమే ఈ చట్టం యొక్క ముఖ్య ఉద్దేశమని, సహ చట్టం వచ్చి 20 సంవత్సరాలు పూర్తి అవ్వబోతున్న ఇంకా చాలావరకు చట్టంపై అవగాహన లేని సమయంలో ఇలాంటి అవగాహన కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. అలాగే ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్న సొసైటీ సభ్యులను అభినందించారు.సమాచార హక్కు రక్షణ చట్టం 2005 వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కల్లేపు ప్రణీత్ మాట్లాడుతూ: 12 అక్టోబర్ 2005లో అమల్లోకి వచ్చిన సమాచార హక్కు చట్టం ప్రభుత్వ పాలనలో పారదర్శకత, జవాబుదారుతనం తీసుకువస్తుందని, సామాన్య ప్రజలను శక్తివంతం చేసి అవినీతిపరులను ప్రశ్నించగలిగేలా చేస్తుందని తెలిపారు.విద్యార్థులు కచ్చితంగా సహ చట్టంపై అవగాహన పొంది తమ కుటుంబ సభ్యులకు చట్టం ప్రాముఖ్యత తెలియజేయాలని కోరారు. సమాచార హక్కు చట్టం-2005లోని అంశాలు, ఆర్టీఐ దరఖాస్తు విధానం, దరఖాస్తుల స్వీకరణ, దరఖాస్తు ఫీజు, ఇవ్వాల్సిన సమాచారం, పీఐవో, ఏపీఐవోల బాధ్యతలు, తదితర అంశాలపై వివరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సునీత , శశిధర్, సంతోష్ కుమార్, పిన్నింటి బాలాజీ రావు, ఉదయ్ కుమార్, సిహెచ్ మాధవి, కె.మాధవి, బి.రమాదేవి, హంస రామకృష్ణ జూనియర్ అసిస్టెంట్ జాహేద్, క్రాఫ్ట్ టీచర్ చింతకింది ఇందిర, విద్యార్థులు పాల్గొన్నారు.



## పద్మశాలి యువసేన నూతన కమిటీ ఎన్నిక



శాయంపేట, అక్టోబర్ 10, మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని పద్మశాలి యువసేన సంఘం నూతన కమిటీ ఎన్నిక శుక్రవారం పద్మశాలి సంఘ భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశాలి యువసేన పరపతి సంఘం 18వ వార్షికోత్సవ సర్వసభ్య సమావేశాన్ని మాజీ అధ్యక్షులు వడ్డేపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించి 2024 - 25 సంవత్సర లావాదేవీలను పరిశీలించి ఆమోదించారు. అనంతరం ఎన్నికల నిర్వహణ కమిటీ సభ్యులుగా బూర లక్ష్మీనారాయణ, వలుపదాసు చంద్రమౌళి, బాసవి ప్రకాష్ ల ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా వనం దేవరాజు, గౌరవ అధ్యక్షులుగా వడ్డేపల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా బాసని బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా మంత్రి రమేష్ బాబు, కోశాధికారి సామల క్రాంతి కుమార్, సహాయ కార్యదర్శి కోమటి శేఖర్, కమిటీ సభ్యులుగా గొట్టిముక్కుల రాజు, వలుపదాసు సాంబయ్య, బాసని రాజు, మునుకుంట్ల సదానంద%శీ%, కడారి చంద్రమౌళిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సలహాకమిటీ సభ్యులుగా వల్పదాసు చంద్రమౌళి, బాసని ప్రకాష్, బూర లక్ష్మి నారాయణ, గొట్టిముక్కుల రామ్మూర్తి, తుమ్మ ప్రభాకర్ లు ఉన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన అధ్యక్షులు దేవరాజు మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తన ఎన్నికలకు సహకరించిన సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు గోరంట్ల ప్రశాంత్, బాసని సంతోష్, మార్త సుమన్,బాసని సంతోష్, వెంకటేశ్వర్లు, పరిమళ్ళ కుమారస్వామి,పాల్గొన్నారు.

## రాజమల్లు పార్థివ దేహానికి నివాళులు అర్పించిన రాణా ప్రతాప్ రెడ్డి



నల్లబెల్లి, అక్టోబర్ 10, మేజర్ న్యూస్ సూర్య : నల్లబెల్లి మండలం నందిగామ గ్రామ బీజేపీ పార్టీ సీనియర్ నాయకులు ఇంగోలి రాజమల్లు అనారోగ్యం తో మృతి చెందిన విషయం తెలుసుకుని శుక్రవారం రాజమల్లు పార్థివదేహానికి భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.వారివెంట బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు తడుక వినయ్ గౌడ్, జిల్లా కౌన్సిల్ మెంబెర్ బొద్దిరెడ్డి ప్రతాప్ రెడ్డి, జిల్లా నాయకులు బచ్చు వెంకటేశ్వర్ రావు, మండల కార్యదర్శి మర్రి నాగ రాజు, ఉపాధ్యక్షుడు బత్తిని కుమారస్వామి గౌడ్, యువ మోర్చా మండల నాయకులు తిమ్మాపురం శివ, నందిగామ గ్రామ బూత్ అధ్యక్షులు చెట్టుపెల్లి విజేందర్, నందిగామ పార్టీ నాయకులు జంగిలి వెంకటరాజం, పద్మ గుగు లోతు బిక్షపతి, మెడిపెల్లి రమేష్, భూక్యా ప్రభాకర్ ,చెన్నయ్య, కుమారస్వామి, రవి,తల్‌నాయక్, పైడి పాల్గొన్నారు.

## బీసీ సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ వినతిపత్రం అందజేత

### బిసి సంఘం మండల అధ్యక్షులు బండి రమేష్



నర్సింహులపేట అక్టోబర్ 10 సూర్య మేజర్ న్యూస్ : మండలంలోని బీసీ సంఘం మండల అధ్యక్షుడు బండి రమేష్ ఆధ్వర్యంలో ప్రభుత్వం జారీ చేసిన బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించే జీవోను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ఆ జీవోను తొమ్మిదవ షెడ్యూల్‌లో చేర్చి రాజ్యాంగ పరిరక్షణ కల్పించాలని కోరారు.ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ బీసీల రిజర్వేషన్ విషయంలో ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయాలు తీసుకోవడం లేదని విమర్శించారు. రిజర్వేషన్లను రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్‌లో చేర్చితేనే శాశ్వత రక్షణ లభిస్తుందని తెలిపారు.తదనంతరం తహసీల్దార్ రమేష్ బాబుకు బీసీ సంఘం తరపున వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, జగదీశ్వర్,రామన్న,నాగరాజు, పాల్గొన్నారు.

# విరుగుడు లేని విషంతో విద్యార్థుల మృతి

- పారాక్వాట్ గడ్డి మందుతో గాల్లో కలుస్తున్న ప్రాణాలు
- క్షణికావేశంలో ఈ మందు తాగుతున్న యువత
- ఏ చికిత్సకు లొంగని విషంతో దక్కని ప్రాణాలు
- ఇటీవల భారీగా పెరుగుతున్న గడ్డి మందు మరణాలు
- పొలాల్లో పిచికారి సమయంలోను ఆరోగ్య సమస్యలు
- పర్యావరణానికి,జీవరాశులకు ప్రమాదకరం
- నిషేధించాలంటున్న మండల ప్రజలు, వైద్య నిపుణులు



దంతాలపల్లి,అక్టోబర్ 10 మేజర్ న్యూస్ (సూర్య): విరుగుడు లేని విషం (గడ్డి మందు)తాగి విద్యార్థులు,యువత బలవన్మరణానికి పాల్పడుతున్న ఘటనలు మండలంలో చోటు చేసుకుంటున్నాయని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోవిడ్ తర్వాత విద్యావ్యవస్థలో వచ్చిన మార్పులు వారిలో మరింత ఒత్తిడి పెంచాయని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మానసిక ఒత్తిడిని అధిగమించే విషయములో భావోద్వేగాలు నియంత్రణ లేక క్షణికావేశానికి గురై గడ్డి మందుతో తను చాలిస్తున్నారని, అనారోగ్యం, ప్రేమ విఫలం,కుటుంబ సమస్యలు,చదువు,ఉద్యోగం, ఆర్థిక ఇబ్బందులు, ఆన్లైన్ గేమ్ ఇతర కారణాలతో ఇక బతకలేమని నిర్ణయించుకుని క్షణికావేశానికి గురై గడ్డి మందుతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, గడ్డి మందులు నిషేధించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

**మండలంలో పెరుగుతున్న గడ్డి మందు మరణాలు !** పంట చెన్లో కలుపు నివారణకు వాడే గడ్డి మందు మనుషుల ప్రాణాలు తీస్తుంది. పారాక్వాట్ గడ్డి మందు తాగి మరణిస్తున్న ఘటనలు మండలంలో చోటు చేసుకుంటున్నాయి. క్షణికావేశంలో ఈ మందును తాగిన వారిని కాపాడుకునేందుకు విరుగుడు కూడా లేక నిండు ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయి. అత్యంత విషపూరితమైన ఈ మందును పొలాల్లో పిచికారి చేసే సమయంలోను తీవ్ర ఆరోగ్య సమస్యలు వస్తున్నాయి.అది పర్యావరణానికి,జీవరాసకులకు ప్రమాదకరమైనదని వైద్య నిపుణులు కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**చికిత్సకు లొంగని మందు !**

పారాక్వాట్ గడ్డి మందు కేవలం 10 మిల్లీలీటర్లు శరీరంలోకి వెళ్లిన ప్రాణాంతకంగా మారుతుందని వైద్యులు చెబుతున్నారు. ఇది శ్వాస వ్యవస్థ,కిడ్నీలపై తీవ్రంగా ప్రభావం చూపుతోందని,గుండె,కాలేయం సహా అన్ని అవయవాలను దెబ్బతీస్తుందని అంటున్నారు. చాలా క్రిమిసంహారక మందులకు చికిత్సలు అందుబాటులో ఉన్నాయని,వాటి తయారీ కంపెనీలే విరుగుడు ఫార్ములా ఇస్తుంటాయని చెబుతున్నారు. కానీ ఈ గడ్డి మందుకు మాత్రం ఇప్పటికీ సరైన విరుగుడు చికిత్స లేక ఎన్నో పేద మధ్యతరగతి జీవితాలు అర్ధాంతరంగా ముగిస్తున్నాయని తెలుపుతున్నారు.

**విచ్చలవిడిగా గడ్డి మందు అమ్మకాలు**

నిషేధం ఉన్న.. మండలానికి ఎలా వస్తున్నాయి ? కలుపు నివారణ మందు పారాక్వాట్, గ్లైకోసెట్ నిషేధిత పురుగు మందులను మండలంలో విచ్చలవిడిగా అమ్మకాలు జరుపుతున్నట్లు రైతులు చెబుతున్నారు. అవసరాలకు మించి గడ్డి మందులను తీసుకువచ్చి రహస్య ప్రదేశాల్లో దాసి రైతులకు అంటగడుతున్నారని, సంబంధిత అధికారులు మండలంలోని ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేసి గడ్డి మందు అమ్మకాలపై చర్యలు తీసుకోవాలని,గడ్డి మందుతో చాలామంది ప్రాణాలు కోల్పోతున్నారని,చికిత్స కూడా







లొంగకుండా ఉన్న ఈ మందును మండలానికి రాకుండా నిషేధించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

**గడ్డి మందు పై అవగాహన కల్పించాలి**

గడ్డి మందుల ప్రమాదాలు వాటి దుష్ప్రభావాలు గురించి రైతులకు కూలీలకు అవగాహన కల్పించాలని సరైన అవగాహన లేకపోవడం వల్ల తప్పుడు మందులు వాడడం నిల్వ చేయడం వల్ల అనారోగ్య సమస్యలతో పాటు పంట,ప్రాణ నష్టం జరుగుతుందని, ప్రమాదకరమైన గడ్డి మందు వాడకాన్ని నిషేధించి, రైతులకు ప్రత్యామ్నాయ మందుల గురించి శిక్షణ ఇవ్వడం అత్యవసరమని మండల ప్రజలు అభిప్రాయం పడుతున్నారు.

# నెక్లెస్ పోగొట్టుకున్న మహిళ ఫిర్యాదుతో క్షణాల్లో స్పందించిన పోలీసులు

జనగామ టౌన్ అక్టోబర్ 10 మేజర్ న్యూస్ సూర్య : మూడు తులాల బంగారు నెక్లేస్ ను పోగొట్టుకున్న మహిళ ఫిర్యాదుతో క్షణాల్లో




స్పందించిన జనగామ పోలీసులు బాధితురాలికి తిరిగి అట్టి నెక్లేస్ ను అప్పగించారు. జనగామ ఇన్స్పెక్టర్ పి.సత్యనారాయణ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం 10.10.2025 మధ్యాహ్నం 12 గంటల సమయంలో పుట్ట శ్రావణ్ కుమార్ మరియు అతని భార్య పుట్ట అశ్విని ఇద్దరు భార్యాభర్తలు మర్రిగడి గ్రామం నుండి పల్సర్ బండి పై జనగామ ఓల్డ్ బీట్ బజార్ నందు జ్యువెలర్స్ షాప్ వద్దకు వచ్చి వారి మూడు తులాల బంగారం నెక్లెస్ వంకు తెగిపోయిన దానిని అతికించుకొని అట్టి నెక్లెస్ ను పుట్ట అశ్విని తన హ్యాండ్ బ్యాగ్ లో పెట్టీ అట్టి బ్యాగ్ ను పల్సర్ బండి పై పెట్టుకొని తిరిగి ఇంటికి వెళ్తుండగా మార్గ మధ్య లో చూసుకొనగా బ్యాగ్ కనపడక పోయే సరికి వెంటనే జనగామ పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా జనగామ పోలీస్ వారు స్పందించి జనగామ సీఐ ఆదేశాల మేరకు ఎస్సై భరత్ మరియు క్రైమ్ సిబ్బంది బి.కరుణాకర్ వెంటనే సిసి కెమెరా ఆధారంగా విచారణ చేసి బ్యాగును వెతికి పట్టి అందులో ఉన్నటువంటి మూడు తులాల బంగారు నెక్లేస్ ను బాధితురాలికు అందజేసినారు

## హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి తక్కళ్ళపెల్లి రవీందర్ రావు



నర్సంపేట,అక్టోబర్ 10, మేజర్ న్యూస్ సూర్య : వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలోని ఓ ప్రయివేటు ఆసుపత్రిలో పండంటి బిడ్డకు జన్మనిచ్చి అనారోగ్యంతో హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న కోట శ్రీనివాస్ భార్య జ్యోతి ని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి, ఖానాపురం మండల మాజీ ఎంపీపీ తక్కళ్ళపెల్లి రవీందర్ రావు పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎల్ధి శ్రీనివాస్ ,పోనుగోటి ప్రవీణ్ ,బుర్ర మురళి ,జాడి వెంకటేష్ , జాడి కిరణ్ ,గుగ్గిల నర్సింహాచారి తదితరులు పాల్గోన్నారు.

## బాధిత కుటుంబానికి 50 కేజీల బియ్యం వితరణ




చెన్నారావుపేట అక్టోబర్ 10 మేజర్ న్యూస్ సూర్య : ఇటీవల జల్లి గ్రామంలో అనారోగ్యంతో మరణించిన కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త దొడ్డ రాజాలు కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు వంగపండ్ల చిన్నరాజు, మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు ఇండ్ల సునీల్, ఉపాధ్యక్షులు తుమ్మటి సుభాష్ వారి కుటుంబాన్ని పరామర్శించి.తోగరు చెన్నారెడ్డి అందించిన 50 కేజీల బియ్యాన్ని వితరణ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మంద శంకర్, ఆకుల మహేష్, పిల్లల వీరన్న, నల్లకుంట్ల శ్రీను, దేశెట్టి రాజు, గరిగే రామ్మూర్తి, నల్లకుంట్ల వెంకన్న, నల్లగుంట్ల మల్లయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..

## రిమాండ్ కు తరలించిన పోలీసులు




పాలకుర్తి అక్టోబర్ 10 మేజర్ న్యూస్ (సూర్య) : పాలకుర్తి మండల కేంద్రంలోని గుడివాడ చౌరస్తా కేంద్రంగా గత 15 రోజుల క్రితం ఎఫ్సీబా మార్కెటింగ్ పేరుతో ఆశ చూపిన పలువురిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలిస్తున్నామని పాలకుర్తి సీఐ జానకి రామ్ రెడ్డి తెలిపారు.సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం గడ్డేపల్లి గ్రామ వాస్తవ్యుడు అయిన తిప్పాల సైదులు 2023 వ సంవత్సరంలో తన యొక్క భార్య అయిన తిప్పాల నారాయణమ్మ పేరున యెప్సిభా ఫర్మ్ కంపెనీ పేరిట ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేకుండా ఇట్టి కంపెనీనే రిజిస్టర్ చేయించి, ఇట్టి కంపెనీలో తన యొక్క పేరు మీద 80% పర్సంటేజ్ తన భార్య నారాయణమ్మ పేరు మీద 20% పర్సంటేజ్ ఉండే విధంగా రిజిస్టర్ చేయించి ప్రజలచే ఐడీలు కట్టించి మోసం చేసినందుకు గాను గత 15 రోజుల క్రితం సైదులు మరియు అతని ముగ్గురు అల్లుళ్ళు రిమాండ్ తరలించనైనది. , తేదీ 10.10.2025 రోజున హెబ్సిబా మార్కెటింగ్ 20% పార్ట్నర్ అయిన సైదులు భార్య తిప్పాల నారాయణమ్మ మరియు అతనికూతుర్లు అయినా హెబ్సిబా మార్కెటింగ్ ఏజెంట్లు, ప్రజలచే ఐడీలు కట్టించి,డబ్బు ఆశ చూపించి హెబ్సిబా మార్కెటింగ్ లో పెట్టుబడులు పెట్టించే విధంగా ప్రజలను ప్రేరేపించినందుకు గాను మనుబోతుల శోభ, పొడిలా నాగలక్ష్మి లను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించామని పాలకుర్తి సీఐ జానకిరామ్ రెడ్డి తెలిపారు.

# మాయ మాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్

- స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందాలని చేసిన కుట్రలు పటాపంచలు
- మోసపూరితంగా వ్యవహరించిన తీరు హైకోర్టులో తేటతెల్లమైంది
- కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే రిజర్వేషన్ల పెంపుపై ఢిల్లీలో కొట్లాడాలి
- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



దేవరుప్పుల అక్టోబర్ 10 మేజర్ న్యూస్ (సూర్య): బీసీ రిజర్వేషన్ల అంశంలో కాంగ్రెస్ ప్రభుత్వం మోసగించిన తీరును ప్రజల్లో ఎండగట్టాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశించారు. శుక్రవారం దేవరుప్పుల మండల కేంద్రంలోని బీఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ కు చిత్తశుద్ధి లేదని.. అసెంబ్లీ లోపలా, బయటా బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతు ప్రకటించినా జీవోకు చట్టబద్ధత సాధించడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఎర్రబెల్లి వ్యాఖ్యానించారు. బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వం ఇన్ని రోజులపాటు మోసపూరితంగా వ్యవహరించిన తీరు హైకోర్టు తీర్పుతో తేటతెల్లమైందని అన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ ను కాలరాశి సీఎం రేవంత్ రెడ్డి బీసీలను దారుణంగా మోసం చేశారని అన్నారు. జీవో 9 న్యాయస్థానాల్లో నిలువదని బీఆర్ఎస్ చెప్పిన మాట అక్షరాల నిజమైందని అన్నారు. మాయమాటలతో బీసీలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లోను లబ్ధి పొందాలని చేసిన కుట్రలు పటా పంచలయ్యాయని అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి కూడా బీసీ బిల్లును పెండింగ్ లో పెట్టి వెనకబడిన వర్గాలను దారుణంగా వెన్ను పోటు పొడిచిందని, స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల ఇప్పటికే గ్రామాల్లో పాలన పడకేసి ప్రజలు అవస్థలు పడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇప్పటికైనా చిత్తశుద్ధి ఉంటే.. రిజర్వేషన్ల పెంపుపై దిల్లీలో మాట్లాడాలని సూచించారు. మండల అధ్యక్షుడు తీగల దయాకర్ నాయకులు చింత రవి జేరిపోతుల సాయిలు చిలుపురం సోమయ్య తోటకూరి కిష్టయ్య గోలి ఉప్పల్ రెడ్డి తాటిపెల్లి మహేష్ చింత యాదగిరి భాషపాక అబ్బయ్య తాళ్లపల్లి మహేష్ జహీందర్ నాయక్ చింత పరశు రాములు పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు యువజన నాయకులు ఇతరులు పాల్గొన్నారు.



## జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మాక్ ఎలక్షన్స్




భీమదేవరపల్లి, అక్టోబర్ 10(మేజర్ న్యూస్ సూర్య): భీమదేవరపల్లి మండలంలోని గట్ల నర్సింగాపూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు మాక్ ఎలక్షన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎన్నికల్లో బ్యాలెట్ పేపర్ ద్వారా ఎన్నికల నిర్వహణ పద్ధతిని వివరించారు. అనంతరం ఎంఈఓ సునీతా రాణి మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు విలువైనదని, ఎన్నికల ప్రక్రియ, ఎన్నికల ప్రాధాన్యతను తెలియజేయడం కోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. భవిష్యత్తులో ఓటర్లుగా మారే విద్యార్థులకు ఎన్నికల నిర్వహణపై అవగాహన కల్పించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం లు రమేష్, వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు మాడుగుల నవీన్ కుమార్, లక్ష్మణ్, శ్రీనివాస్, అశోక్ కుమార్, బర్రె సంధ్య, స్వర్ణలత, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## గర్ల్స్ జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే






జనగామ టౌన్ అక్టోబర్ 10మేజర్ న్యూస్ సూర్య : జనగామ గర్ల్స్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమము ను ఉద్దేశించి జనగామ ప్రభుత్వ జూనియర్ కళాశాలల డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ శ్రీ గట్టు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థులకు ఎంతో అవసరం ఉన్నదని మానసిక సంతోషాన్ని ఇస్తాయని మరియు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ గర్ల్స్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి సునంద మేడం, జనగామ ప్రభుత్వ జూనియర్ కళాశాల కో ఎడ్యుకేషన్ ప్రిన్సిపల్ శ్రీమతి పావని కుమారి. మరియు సి డి సి సభ్యులు. లెక్చరర్స్ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

# ప్రాణాపాయ స్థితి నుండి రోగిని కాపాడిన మెడికవర్ హాస్పిటల్ వైద్యులు

వరంగల్, అక్టోబర్ 10, మేజర్ న్యూస్ సూర్య: 51 సంవత్సరాల వయస్సు గల రాజారావు అనే రోగి గుండె సంబంధిత తీవ్రమైన సమస్యలతో వరంగల్ మెడికవర్ హాస్పిటల్‌కు వచ్చారు. దీర్ఘకాలం ధూమపానం చేసే ఈ రోగి గుండె వేగంగా కొట్టుకోవడం మరియు మూర్ఛ వంటి లక్షణాలతో ఇతర ఆసుపత్రికి వెళ్ళగా, ఈసీజీ లో మోనోమార్ఫిక్ వెంట్రిక్యులర్ టాకీకార్డియా ఉన్నట్లు తేలింది. రోగిని మెడికవర్ హాస్పిటల్‌లోకి తీసుకొచ్చేసరికి, పల్స్ 220 బిపియం, రక్తపోటు 60 సిస్టాలిక్‌గా నమోదైంది. రోగి కార్డియోజెనిక్ షాక్‌లో ఉన్నాడు. వెంటనే డాక్టర్ సంతోష్ మొదాని, కన్సల్టెంట్ సీనియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్, డాక్టర్ లక్ష్మీ దీపక్, కన్సల్టెంట్ క్రిటికల్ కేర్ స్పెషలిస్ట్, డాక్టర్ సుష్మ ప్రియాంక కన్సల్టెంట్ ఎమర్జెన్సీ మెడిసిన్ నేతృత్వంలోని వైద్య బృందం సింక్రొనైజ్డ్ డిసి కార్డియోవర్షన్ చేసి రోగిని సాధారణ గుండె తాకిడికి (సైనస్ రిథమ్) తీసుకవచ్చారు. ఈకో టెస్ట్‌లో గుండె విస్తరించి ఉండటం మరియు ఎడమ వెంట్రికిల్ పనితీరు తీవ్రంగా తగ్గిపోవడం గుర్తించారు. కోరోనరీ యాంజియోగ్రఫీలో మాత్రం రక్తనాళాలు సాధారణంగా ఉన్నట్లు తేలింది. సరైన చికిత్సతో రోగి షాక్ మరియు కిడ్నీ సమస్య నుండి పూర్తిగా కోలుకున్నారు. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు మళ్లీ రాకుండా ఉండేందుకు రోగికి ఏఐసిడి ఏర్పాటు చేయాలని వైద్యులు సూచించారు. డాక్టర్ సంతోష్ మొదాని మాట్లాడుతూ.."కార్డియాక్ అరిత్మియా అనేది సడెన్ కార్డియాక్ అరెస్ట్‌కు ప్రధాన కారణాలలో ఒకటి. ప్రారంభ దశలో గుర్తించి తగిన చికిత్స అందించడం ద్వారా ప్రాణాలను రక్షించవచ్చు," అన్నారు. కార్యక్రమంలో వరంగల్ మెడికవర్ హాస్పిటల్ సెంటర్ హెడ్ నమ్రత , మార్కెటింగ్ హెడ్ హరినాథ్ గుప్తా పాల్గొన్నారు.



# సెల్ టవర్ నిర్మాణ అనుమతి రద్దు చేయాలి



జనగామ టౌన్ అక్టోబర్ 10మేజర్ న్యూస్ సూర్య : అక్రమంగా పొందిన సెల్ టవర్ నిర్మాణం అనుమతిని వెంటనే రద్దు చేయాలని ధర్మ కంచ స్వీపర్ కాలనీవాసులు కోరారు. జనగామ పట్టణంలోని ధర్మకంచ 13వ వార్డు స్వీపర్ కాలనీ ఖాళీ స్థలంలో ఇల్లు లేకున్నా అక్రమంగా హౌస్ నెంబర్ తీసుకొని అట్టి స్థలంలో నిర్మిస్తున్న సెల్ఫోన్ టవర్ అనుమతులు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం కలెక్టరేట్ ఎదుట బాధితులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వీపర్ కాలనికి చెందిన బాధితులు పానుగంటి సువార్త, తోకల అన్నపూర్ణ, మారపల్లి ప్రేమలత, స్వప్న, పులి ప్రమీలలు మాట్లాడుతూ గత కొన్ని ఏళ్ల క్రితం మున్సిపాలిటీలో ఫోర్త్ క్లాస్ లేబర్ గా పనిచేస్తున్న తమ తల్లిదండ్రులకు ఇండ్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం కేటాయించి తమకు అప్పగించారని తెలిపారు. ఆనాటి నుండి నేటి వరకు అట్టి స్థలంలో ఇండ్లు నిర్మించుకొని జీవిస్తున్నామని అన్నారు. కానీ ఈ స్థలంలోనే కాలనీ మధ్యలో ఉన్న పులి సుజాతకు చెందిన ఓపెన్ ప్లాట్ ఖాళీ స్థలంలో సెల్ టవర్ నిర్మించుకునేందుకు మున్సిపాలిటీ అనుమతి ఇచ్చింది అన్నారు. బిల్డింగ్ పైన సెల్ టవర్ నిర్మించుకోవడానికి అనుమతి పొందగా అక్రమంగా ఖాళీ స్థలంలో నిర్మిస్తున్నారని తెలిపారు. ఇట్టి నిర్మాణం అనుమతులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఈ విషయంపై జిల్లా కలెక్టర్ రిజ్వాన భాషా షేక్ కు వినతి పత్రం అందజేసి తమ గోడును వెళ్లబుచ్చుకున్నారు. స్పందించిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బిల్డింగ్ ల పైన నిర్మించుకోవడానికి మాత్రమే అనుమతులు ఇస్తారని, జనవాసాల మధ్య ఓపెన్ ప్లాట్ లో సెల్ టవర్లు నిర్మించడానికి అనుమతుండదన్నారు. ఈ విషయంపై మున్సిపల్ కమిషనర్ కు ఫోన్ చేసి వెంటనే పరిశీలించి నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న ఈ సెల్ టవర్ నిర్మాణ పనులను నిలిపివేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్వీపర్ కాలనీవాసులు మాదారపు సుజాత, తిప్పారపు యాకూబ్, తోకల హరీష్, కోడిశాల హరీష్, బొట్ల శంకర్, చింతల సాయి, తూడి రంజిత్, గంగారపు కిషన్, ఎర్ర రాజు తదితరులు పాల్గొన్నారు.

# సమాచారమే అన్నింటికీ మూలం

## - ప్రజల హక్కు ప్రజాస్వామ్య రక్షణ సమాచార హక్కు చట్టం 2005 గాడిపల్లి గణేష్ (ఎల్.ఎల్.బి)



నర్సింహుల పేట అక్టోబర్ 10 సూర్య మేజర్ న్యూస్. సమాచారమే అన్నిటికీ మూలం. ప్రజల హక్కు ప్రజాస్వామ్య రక్షణ. సమాచార హక్కు 2005, గాడి పెల్లి గణేష్ ఎల్.ఎల్.బి. శుక్రవారం గాడి పెల్లి గణేష్ ఎల్.ఎల్.బి ఒక ప్రెస్ నోట్ పత్రికలకు విడుదల చేశారు. సమాచార హక్కు చట్టం 2005 అక్టోబర్ 12వ తేదీ నాటికి అమలులోకి వచ్చి 20 సంవత్సరాలు కావస్తున్న సందర్భంగా మరియు ఆర్టిఐ వారోత్సవాలా సందర్భంగా సమాచార హక్కు రక్షణ చట్టం 2005 మహబూబాబాద్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ గాడిపల్లి గణేష్ (ఎల్.ఎల్.బి) ఆర్టిఐ చట్టం యొక్క విశిష్టత గురించి తెలిపారు. ప్రజాస్వామ్యానికి పునాది పారదర్శకత. ఈ దేశంలోని ప్రతి పౌరుడికి ప్రభుత్వ పనితీరును ప్రశ్నించే, తెలుసుకునే హక్కు ఉందని, ఆ హక్కును చట్టబద్ధం చేసిన శక్తివంతమైన అస్త్రమే ఆర్టిఐ చట్టం. ఈ చట్టం దశాబ్దాల తరబడి సాగిన ప్రజా పోరాటాల ఫలితం, ముఖ్యంగా రాజస్థాన్‌లో మజ్దూర్ కిసాన్ శక్తి సంఘటన్ నాయకత్వంలో జరిగిన ఉద్యమం దీనికి ఊపిరి పోసిందని గుర్తుచేశారు. మా ఊరు, మా లెక్కలు అనే నినాదం పారదర్శకత ఆవశ్యకతను ప్రపంచానికి చాటిందని తెలిపారు. ఆర్టిఐ చట్టం యొక్క బలం దానిలోని కీలక సెక్షన్లలోనే ఉందని చట్టంలోని కీలక సెక్షన్లు, సెక్షన్ 2(ఎఫ్)సమాచారం అంటే రికార్డులు, పత్రాలు, మెమోలు,ఫైల్ నోటింగ్స్ సహా ఎలక్ట్రానిక్ డేటా అంతా అని విస్తృతంగా నిర్వచిస్తుందని, సెక్షన్ 4,ప్రభుత్వ కార్యాలయాలు తమ ముఖ్యమైన వివరాలను స్వచ్ఛందంగా ప్రచురించాలని నిర్దేశిస్తుందని ఇది అవినీతిని నిరోధించే ప్రధాన సాధనమనీ, సెక్షన్ 6 ఏ పౌరుడైనా సమాచారం కోరవచ్చని,అందుకు కారణాలు చెప్పాల్సిన అవసరం లేదని స్పష్టం చేస్తుందని, సెక్షన్ 7 సాధారణ దరఖాస్తును వీలైనంత త్వరగా లేదా 30 రోజుల్లో, జీవితం లేదా స్వేచ్ఛకు సంబంధించిన సమాచారాన్ని 48 గంటలలో తప్పక అందించాలని గడువును నిర్ణయిస్తుందని, సెక్షన్ 7(5) పేదలకు సమాచారం ఉచితంగా ఇవ్వాలని చెప్తుందని, సెక్షన్ 8: దేశ భద్రత, వ్యక్తిగత గోప్యత వంటి కొన్ని మినహాయింపులను ఇస్తుందని అయితే, ప్రజా ప్రయోజనం ఈ మినహాయింపుల కంటే ముఖ్యమైనదని చట్టం చెబుతుందిని వివరించారు ఆదేవిదంగా సెక్షన్ 19 (8) బి ప్రకారం కోరిన సమాచారం ఇవ్వకపోవడం, ఇవ్వకుండా అడ్డుకునే ప్రయత్నం చేయడం లాంటి చర్యలు ప్రభుత్వ అధికారులు చేస్తే, అలాంటి చర్యల వల్ల దరఖాస్తుదారుడు ఏ విధంగా అయినా నష్టపోతే ఆ నష్టాన్ని కూడా నష్టపరిహారం రూపంలో ప్రభుత్వం నుండి పొందవచ్చు అని తెలియజేశారు. సమాచార హక్కు రక్షణ చట్టం 2005 మహబూబాబాద్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ మరియు న్యాయ పట్టాభద్రుడిగా ఆయన బాధ్యతగా చట్టంపై పౌరులకు అవగాహన కల్పిస్తూ, చట్టం అమలులో నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులకు కోర్టు తీర్పులతో సమాధానం ఇస్తూ, ఈ చట్టం అనేది ప్రభుత్వం పౌరులకు ఇచ్చిన దయ కాదు, మన పౌరుల పోరాట ఫలం అని, ఈ చట్టం పౌరుల చేతిలోని శక్తివంతమైన రాజ్యాంగ సాధనం అని ఈ సందర్భంగా గుర్తుచేసారు. దీన్ని సమర్థవంతంగా వినియోగించుకోవడం ద్వారానే మనం నిజమైన, జవాబుదారీ ప్రభుత్వాన్ని నిర్మించగలమని, ప్రతి పౌరుడు తన హక్కును తెలుసుకోని, ప్రశ్నించాలని ఈ సందర్భంగా తెలియజేస్తూ ఆర్టిఐ చట్టం అమలులో ఎక్కడైనా నిర్లక్ష్యం జరిగితే వారి దృష్టికి తీసుకురావలని కోరారు .

# దాడికి పాల్పడిన వ్యక్తి రిమాండ్ కు తరలింపు

దేవరుప్పుల అక్టోబర్ 10 మేజర్ న్యూస్ (సూర్య): వ్యక్తిపై దాడికి పాల్పడిన నిందితుడిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు దేవరుప్పుల ఎస్సై సృజన్ కుమార్ తెలిపారు. ఆయన వివరాల ప్రకారం.. మండలంలోని గోపియా నాయక్ తండాకు చెందిన బానోత్ రమేష్ అనే వ్యక్తిపై, సెప్టెంబర్ 5వ తేదీన భానోత్ రాహుల్ అనే వ్యక్తి కర్రతో దాడి చేయగా అతని చెయ్యి విరిగినది. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితుడు బానోత్ రాహుల్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం శుక్రవారం జనగామ జిల్లా కోర్టు 8 రోజుల రిమాండ్ విధించినట్లు ఎస్సై తెలిపారు.

# ఎంసిపిఐయు, ఏఐసిటియుల ఆధ్వర్యంలో నిరసన



కేసముద్రం,అక్టోబర్ 10: కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో ఎంసిపిఐ యు- ఏఐసిటియుల ఆధ్వర్యంలో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శుక్రవారం నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఎంసీపీఐయు పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వము ఎంతో ఆర్భాటంతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ తో న్యాయం జరుగుతుందని, ఆ దిశగా రిజర్వేషన్లు కేటాయింపులు చేశామని జీవో 9 తీసుకొచ్చినామని, సామాజికంగా రాజకీయంగా బీసీలు ముందు బాగానే ఉంటారని అనుకుంటూనే కాలయాపన చేసుకుంటూ హైకోర్టు స్టే రావడానికి కారణమైందని అన్నారు. 42 శాతం రిజర్వేషన్లు రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూల్లో చేరిస్తేనే రక్షణగా ఉంటుందని ఎంసిపిఐ యు పార్టీ నుండి పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం జరిగిందని అన్నారు . ఇవేమీ పట్టని ప్రభుత్వం ఒంటెద్దు పోకడకు అగ్ర కులాల కుట్ర ఫలితం తోడై బీసీలకు అన్యాయం జరుగుతుందని,ఇది సహించరానిదని బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలయ్యేంతవరకు పోరాటాలు చేపడతామని ఆయన తెలియజేశారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఆ దిశగా నిర్ణయాలు చేయాలని కంచ వెంకన్న అన్నారు.ఈ కార్యక్రమం లో రమణబోయిన సురేష్, మాచర్ల వెంకన్న, నేరడ వీరస్వామి, గుగులోతు రాజు , ఐలయ్య, సమ్మయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# నాటు సారా అమ్ముతున్న దంపతుల అరెస్ట్



ఆత్మకూరు అక్టోబర్ 10, మేజర్ న్యూస్ (సూర్య): అక్రమ గుడుంబా వ్యాపారంపై పోలీసులు మరోసారి కఠిన చర్యలు చేపట్టారు. శుక్రవారం ఉదయం 10.45 గంటల సమయంలో ఆత్మకూరు ఎఎస్ఐ ఎం.రవీందర్ రెడ్డి, కానిస్టేబుళ్లు డి.రమేష్, బి.అనిల్ రెడ్డి, సి హెచ్.రమాదేవి లు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా, పోచమ్మ గుడి సమీపంలో బైక్ పై వస్తున్న ఓ దంపతులు అనుమానాస్పదంగా కనిపించారు.వారిని ఆపి విచారించగా, వారు నందిగామ గ్రామానికి చెందిన భూక్యా దాసు (45), అతని భార్య భూక్యా కళ్యాణి (40) అని తేలింది. వారు ఇంట్లో గుడుంబా కాచుకొని, ఆత్మకూరులో ఒక్కో లీటర్‌ను రూ.200కి విక్రయించడానికి వస్తున్నామని అంగీకరించారు. పోలీసులు వారి వద్ద నుంచి మొత్తం 50 లీటర్ల గుడుంబా (25 ప్యాకెట్లు) మరియు సుమారు రూ.10,000 విలువైన సరుకును, అలాగే వాహనాన్ని సీజ్ చేశారు. అరెస్ట్ చేసిన దంపతులను తదుపరి చర్యల నిమిత్తం ఎస్ఐ పి.తిరుపతి కి అప్పగించి, కేసు నమోదు చేసి పరకాల కోర్టుకు జ్యుడీషియల్ రిమాండ్‌కి తరలించారు.

## కొమరం భీం పోరాటస్ఫూర్తితో

# ఆదివాసీలు ఉద్యమించాలి

- ఆదివాసీ జాక్ చైర్మన్ పూనేం శ్రీనువాస్
- తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు,వట్టం ఉపేందర్



కొత్తగూడ, అక్టోబర్ 10 (మేజర్ న్యూస్ ( సూర్య) కొత్త గూడ మండల కేంద్రం లో ఆదివాసీ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కొమరం భీం 85 వ వర్ధంతి నీ ఘనంగా నిర్వహించడం జరిగింది. మండల కేంద్రంలోని కరెంటు ఆఫీస్ నుండి ర్యాలీ గా వచ్చి భీం విగ్రహం వద్ద పూల మాలలు వేసి దొర పటేళ్ల తో ఆదివాసీ జెండా ఎగర వేసి నివాళిలు అర్పించారు.ఈ కార్యక్రమం కీ వచ్చిన ఆదివాసీ జాక్ చైర్మన్ పూనేం శ్రీను వాస్, తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్ మాట్లాడుతూ..ఆదివాసీ హక్కుల కోసం ఆదివాసీ ప్రజల ఆస్థివం కోసం ఆదివాసీ ప్రజల విముక్తి కోసం ఆదివాసీ 12 గూడాలను ఏకం చేసి నిజాం ప్రభుత్వం నుండి తమ తెగ కు ప్రత్యేక గోండ్ రాజ్యం స్థాపన కోసం రాగల్ జెండా ఎగురా వేసి జల్ జంగిల్ జమిన్ మావ నాటే మావ రాజ్ నినాదం తో నిజాం ప్రభుత్వం తో 1928-1940 వరకు ఆసిఫాబాద్ కేంద్రం గా జోడెన్ ఘడ్ గుట్టలను కేంద్రం గా చేసుకొని పోరాడి ఒక జాతి ద్రోహి ఇచ్చిన సమాచారం మేరకు నిజాం పోలీస్ లు చుట్టూ ముట్టి తుటాల వర్షం లో అమరుడు అయ్యాడు. భీం తో పాటు ఎంతో మంది నీ హత మార్చారు.అశ్వ యుజ శుద్ధ పౌర్ణమి నాడు మరణించిన భీం నీ నాటి నుండి నేటి వరకు ఆదివాసీలు అశ్వ యుజ శుద్ధ పౌర్ణమి లో భీం వర్ధంతి కార్యక్రమలు నిర్వహించుకొని భీం



పోరాటాన్ని త్యాగన్ని స్మరించుకుంటూ ఆదివాసీలు ఘనంగా నివాళులు అర్పించడం జరుగుతుంది. భీం పోరాటాన్ని ఆదివాసీలు ఆదర్శం గా తీసుకోవాలని ఆదివాసీ హక్కుల కోసం పోరాడాలి.చట్ట బద్ధత లేని లంబాడిలను తెలిగించే వరకు ఆదివాసీలు ఐక్యంగా పోరాడాలి అని అన్నారు.ఈ కార్యక్రమం లో ఆదివాసీ సంఘాల నాయకులు ఈసం సుధాకర్ సిద్ధబోయిన సంజీవ రావు, దనసరి రాజేష్, కుంజ నర్సింగ రావు, బొల్లి సుధాకర్, పెండకట్ల లక్ష్మి నర్సు,కల్తీ నరేష్, పూనేం సందీప్ దొర,ఈసం రామ స్వామి, మల్లెల సారయ్య, ఆదివాసీ దొర పటేళ్ళు పూనేం రామస్వామి, వజ్జ లక్ష్మీ నర్సు,ఆదివాసీ ఉద్యోగ సంఘం నాయకులు కల్తీ ఎల్లయ్య, వాసం వీర స్వామి,పెనక ప్రభాకర్, రేగ పాపారావు, ఈసం సమ్మయ్య, బుర్క వెంకటయ్య,పాయం చిన్న చంద్రన్న,గుమ్మడి సమ్మయ్య, వాసం వెంకన్న, వాసం,మునే%శీ%దర్,శ్రీశైలం, బంగారి నరేష్, విజయ్ క్రిష్ణ, వెంకన్న, ప్రకాష్, నిశాంత్,తదితరులు పాల్గొని భీం కీ నివాళిలు అర్పించారు.

## ఘనంగా పోషణ మాసోత్సవాలు





కేసముద్రం,అక్టోబర్ 10: కేసముద్రం మండలంలోని ఉప్పరపల్లి రైతు వేదికలో, బెరువాడ అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం పోషణ మాసోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉప్పరపల్లి లో నిర్వహించిన కార్యక్రమానికి ఎంపీడీవో క్రాంతి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. గర్భిణీ స్త్రీలు , బాలింతలు,పిల్లలు ప్రతిరోజు పౌష్టికాహారం తీసుకోవాలని తెలిపారు. ప్రతిరోజు ఆకుకూరలు, పండ్లు,కూరగాయలు తీసుకోవడం వల్ల ఆరోగ్యం బాగుంటుందని, అదేవిధంగా వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు .బేరువాడలో నిర్వహించిన కార్యక్రమానికి సూపర్వైజర్ ఆర్.విజయ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. చిన్నపిల్లలకు ఎలాంటి జంక్ ఫుడ్ ఇవ్వవద్దని, నూనె పదార్థాలు,చక్కెర, చిప్స్ వంటి వాటికి దూరంగా ఉంచాలని తెలిపారు.ఆయా కార్యక్రమాలలో అంగన్వాడి సూపర్వైజర్ దుర్గ, ఏఎన్ఎం రాణి, పంచాయతీ కార్యదర్శి రంజిత్, నాగార్జున, బేరువాడ పంచాయతీ కార్యదర్శి రఘువీర్, అంగన్వాడి టీచర్లు అశోక, పుష్పలత, కొమరమ్మ ,రాజేశ్వరి, సరోజన, జయ తోపాటు పలువురు ఆయాలు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు విద్యతోపాటు లక్ష్యసాధన అవసరం

- విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికాకూడదు
- జిల్లా వైద్యాధికారి డా.ఏ. అప్పయ్య
- విద్యార్థులు సమస్యల పట్ల ఓపెన్ మైండ్ సెట్ కలిగి ఉండాలి
- మానసిక వైద్య నిపుణులు డాక్టర్ కూచనపల్లి ప్రహసిత్

ఆత్మకూరు అక్టోబర్ 10, మేజర్ న్యూస్ (సూర్య): ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవమును పురస్కరించుకొని ఆత్మకూరు సెయింట్ థెరిసా పాఠశాలలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డాక్టర్ ఏ. అప్పయ్య ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డి ఎం హెచ్ ఓ డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు మానసిక ఒత్తిడిలకు గురికాకుండా ఒక లక్ష్యం వైపు పయనించాలని, చదువు మీద శ్రద్ధ పెట్టడం తో పాటు మానసిక ఉల్లాసమైన ఆటలపై, పాటలపై, కూడా శ్రద్ధ పెట్టాలని సూచించారు. విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ఆ లక్ష సాధన దిశగా కృషి చేయాలన్నారు. మానసిక ఆరోగ్య సమస్య చెప్పుకోవడానికి వెనకాడకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో మానసిక వైద్య నిపుణులు డాక్టర్ కూచనపల్లి ప్రహసిత్ మాట్లాడుతూ సమస్యల పట్ల ఓపెన్ మైండ్ సెట్ కలిగి ఉండాలని పేర్కొన్నారు . నిద్రలేమి, చదువు పట్ల టెన్షన్, ఆహారపు విధానాలలో మార్పులు, నిరంతరము విచారం వంటి వాటివల్ల మానసిక ఆరోగ్యం దెబ్బతింటుందని తెలిపారు.పిల్లలు ఎక్కువగా ఒంటరిగా చదవకుండా గ్రూప్ డిస్కషన్ చేసుకుంటూ చదవాలని సూచించారు, పరీక్షలు అనగానే భయపడకుండా ఒక ప్రణాళిక ప్రకారంగా పరీక్షలకు ప్రిపేర్ అవ్వాలని , అలాగే పరీక్షలలో పాస్ అవుతామా, ఫెయిల్ అవుతామా అని భయపడకుండా పట్టుదలతో చదవాలని సూచించారు. విద్యార్థులు ఎక్కువగా ఒత్తిడికి లోన్ కాకుండా ఉండాలని, అలాగే ఒక లక్ష్యంతో ముందుకెళ్లాలని సూచించారు. ఎవరికైనా భయం ఆందోళన కలిగిన ఏమీ అయినా ఆత్మహత్య ఆలోచన అనిపించిన 14416 టెలి మానస్ కి కాల్ చేసి మీ యొక్క సమస్యలను పరిష్కరించుకోవచ్చా అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ సి డి ప్రోగ్రాం ఆఫీసర్ ఇక్తాధర్ అహ్మద్, ఆత్మకూరు మెడికల్ ఆఫీసర్ డా. కె.స్పందన, పాఠశాల హెడ్ మిస్ట్రెస్, సిస్టర్ జాయిస్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ జునేడి, హెల్త్ సూపర్వైజర్స్ కె. సంపత్, శ్రీనివాస్, సోషల్ వర్కర్ నరేష్, ఏఎన్ఎం సునీత ,ఆశా కార్యకర్తలు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# పెన్షన్ నిబంధన బిల్లులు 2025
# వెంటనే వెనక్కి తీసుకోవాలి

## - ఆల్ ఇండియా రిటైర్డ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్




కాజీపేట అక్టోబర్ 10 మేజర్ న్యూస్ (సూర్య) కొత్త ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర అఖిలభారత పదవి విరమించిన రైల్వే కార్మికుల సమైక్య ఏఐఆర్ఆర్ ఎఫ్, ఎఫ్ ఓ సి పి ఏ మరియు ఎన్సిసిపిఏ పిలుపుతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పెన్షన్ నిబంధనలు 2025 బిల్లును వెంటనే వెనక్కి తీసుకోవాలని భారీ ధర్నాను నిర్వహించడమైనది. ఈ ధర్నాకు మద్దతుగా కాజీపేట అఖిలభారత పదవి విరమించిన కార్మికుల సమైక్య ఆధ్వర్యంలో కాజీపేట రైల్వే స్టేషన్ ముందు న్యూఢిల్లీలోని జంతర్మంతర్ లో నిర్వహిస్తున్న ధర్నాకు మద్దతుగా సంఘీభావం తెలపడం జరిగింది. ఈ ధర్నా ముఖ్య ఉద్దేశం పెన్షన్ నిబంధనలు 2025 బిల్లును వెంటనే వెనక్కి తీసుకోవాలి, 8వ కేంద్ర పే కమిషన్ను వెంటనే ఏర్పాటు చేయాలి, సీనియర్ సిటిజనులకు రైల్వే రహిత సౌకర్యం పునరుద్ధరించాలి అని ధర్నా కార్యక్రమం నిర్వహించడం అయినది. ఈ కార్యక్రమానికి కాజీపేట రిటైర్డ్ పెన్షనర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాజీపేట రైల్వే స్టేషన్ ముందు నిరసన మరియు ధర్మ ధర్నా చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి రైల్వే రిటైర్డ్ అసోసియేషన్ అధ్యక్షులు కే సంగమయ్య శాఖ నాయకులు ట్రెజరర్ జాయింట్ సెక్రటరీ ఎండి జహంగీర్ జాయింట్ సెక్రటరీ ఎస్ రాములు వైస్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు తరాలపల్లి బ్రాంచ్ నుండి కొండయ్య రామ్ పేట రఘునాథపల్లి స్టేషన్ ఘనపురం నుండి రైల్వే రిటైర్డ్ ఉద్యోగులు పెద్ద ఎత్తున కలిసి వచ్చి ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. రాష్ట్ర అధ్యక్షులు సీతారాములు (తాప్రా) జె. ప్రభాకర్ రెడ్డి ఉపాధ్యక్షుడు దబ్బా ఎల్ (జిల్లా) ఎల్ వీరన్న సంయుక్త కార్యదర్శి పి బ్రహ్మయ్య జిల్లా సంయుక్త కార్యదర్శి కాజీపేట శాఖ నుండి దక్షిణ మధ్య రైల్వే విశ్రాంత కార్మికులు పాల్గొన్నారు.




# మన్యవర్ కాన్షిరాం వర్ధంతి సందర్భంగా ఘన నివాళి అర్పించిన జిల్లా నాయకులు



కాజీపేట అక్టోబర్ 10 మేజర్ న్యూస్ (సూర్య) బహుజన సమాజ్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు కె నాగరాజు ఆధ్వర్యంలో బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు మాన్యశ్రీ కాన్షిరాం 19వ వర్ధంతి కార్యక్రమం కాజీపేట మండలంలోని మడికొండ గ్రామంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిఎస్పి స్టేట్ కోఆర్డినేటర్ దాగిల్ల దయానంద రావు హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశించి దేశంలో 90 శాతం ఉన్న బహుజనులు అందరూ బీఎస్పీకి అండగా ఉండాలని, రాబోవు రోజుల్లో రాజ్యాంగం కు ప్రమాదం ఉంది కావున, జడ్పిటిసి, ఎంపిటిసి లోకల్ బాడీ ఎలక్షన్లో బిఎస్పి ఏనుగు గుర్తు సత్తా చాటాలని వరంగల్ జిల్లాలోని మూడు నియోజకవర్గ నాయకులకు దిశా నిర్దేశం చేసి సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఇన్చార్జ్ లు జన్ను అనిల్, వాస్కుల ప్రవీణ్, జిల్లా బీఎస్పీ వరంగల్ ఎలక్షన్ ఇంచార్జ్ వైనాల కార్తీక్, జిల్లా ఉపాధ్యక్షులు వనం మహేందర్, జిల్లా ట్రెజరర్ పోలెపాక రాజేంద్రప్రసాద్, వరంగల్ జిల్లా ఈసీ నెంబర్ జన్ను మనోహర్ మరియు నియోజకవర్గ ఇంచార్జ్ మెరుగు కృష్ణ గౌడ్, ఇంచార్జ్ చింత సామ్యూల్ నియోజకవర్గ అధ్యక్షులు పూలెపాక శ్రీధర్, నియోజకవర్గ కార్యదర్శి వాస్కుల కుమారస్వామి మరియు నర్సంపేట నియోజకవర్గం అధ్యక్షులు రామకృష్ణ, జన్ను అజయ్, బీఎస్పీ కార్యకర్తలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్‌ని కలిసి శుభాకాంక్షలు బిర్రు ఇస్తారి



జనగామ టౌన్ అక్టోబర్ 10 మేజర్ న్యూస్ సూర్య : ఆర్టిఐ దరఖాస్తుల పరిష్కారంలో రాష్ట్రంలోనే అత్యున్న ప్రదర్శన చూపిన జనగాం జిల్లా కు గౌరవం దక్కింది ఆర్ టి ఐ వారోత్సవాలలో రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన నాగరత్న సేవా సంఘం అధ్యక్షుడు బిర్రు ఇస్తారి కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ దరఖాస్తులను ఎప్పటికప్పుడు గడువుల్లో పే పరిష్కరించడం పెండింగ్ లేకుండా పారదర్శకంగా వ్యవహరించడం వలన ఈ గుర్తింపు దక్కడం జరిగింది

# జల్సాల కోసం దొంగతనాలు

## - దేవాలయాలు తాళం వేసి ఉన్న ఇండ్లకు కన్నాలు వేస్తున్న యువకులు



ఆత్మకూరు అక్టోబర్ 10 మేజర్ న్యూస్ (సూర్య): విచ్చలవిడిగా మద్యం, జల్సాలకు అలవాటు పడ్డ ఒక యువకుడు మరొక మైనర్ బాలుడు తో కలిసి దొంగతనాలకు పాలు పడుతున్న వారిని అరెస్టు చేశారు. శుక్రవారం ఆత్మకూరు పోలీస్ స్టేషన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పరకాల ఏసీపీ సతీష్ బాబు మాట్లాడుతూ ఇద్దరూ పాశం ప్రణీత్, తన్నిముట్టి సాయి తో పాటు మరో మైనర్ బాలుడు కలిసి దొంగతనాలకు పాల్పడుతున్నారన్నారు. ఉదయం మండలంలోని కటాక్షాపురం స్టేజి వద్ద వాహనాలు తనిఖీలు చేస్తున్న పోలీసులు చూసి అటువైపుగా వస్తున్న ఇద్దరు యువకులు పోలీసులను చూసి పారిపోతుండగా సీఐ ఆర్ .సంతోష్ వెంబడించి పట్టుకున్నారు. విచారించగా గుడెప్పాడు రామాలయం లో దొంగతనం చేసి హుండీలోని నగదుతో పాటు స్వామివారి వెండి జంజరం, రెండు బంగారు గంటే పుస్తెలు వాటి విలువ 28,000 ఉంటుందన్నారు. అలాగే దుగ్గొండి మండలం పోలీస్ స్టేషన్ పరిధిలోని గిర్నిబావి లోని వైన్ షాపులో దొంగతనం చేసి 12 వేల రూపాయలు నగదు చోరీకి పాల్పడ్డట్టు సతీష్ బాబు తెలిపారు. జల్సా లకు అలవాటు పడ్డ ఇద్దరు యువకులతో పాటు మరొక మైనర్ ఇంటర్ విద్యార్థిని కలుపుకొని మద్యం జల్సాలకు కావలసిన డబ్బుల కోసం దొంగతనాలు దోపిడీలు చేస్తున్నారని తెలిపారు. ముగ్గురిలో ప్రణీత తో పాటు మైనర్ విద్యార్థి నీ పోలీసులు పట్టుకున్నారు తన్నిముట్టి సాయి పారిపోయాడు. వెంటనే పట్టుకొని అరెస్టు చేస్తామని ఏసిపి తెలిపారు. జల్సాలకు అలవాటు పడి దొంగతనాలకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షిస్తామన్నారు. ఈ సమావేశంలో ఎస్సైలు సతీష్, పి.తిరుపతి, హెడ్ కానిస్టేబుల్ లు కె.కుమారస్వామి, కానిస్టేబుల్ కె.శ్రీనివాసులను పరకాల ఏసీ పి అభినందించారు.

# బిజెపి బిఆర్ఎస్ పార్టీలకు ఓట్లు అడిగే హక్కు లేదు

## - బిజెపి బిఆర్ఎస్ పార్టీలు బీసీల పట్ల కపట ప్రేమ చూపిస్తున్నారు
## - బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామి



గూడూరు అక్టోబర్ 10 మేజర్ న్యూస్( సూర్య ) బిజెపి టిఆర్ఎస్ పార్టీలకు ఓట్లు అడిగే హక్కు లేదని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామి అన్నారు శుక్రవారం రోజున మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామి మాట్లాడుతూ బిజెపి టీఆర్ఎస్ పార్టీలు బీసీలపై కపట ప్రేమ చూపిస్తున్నారని రాష్ట్ర ముఖ్యమంత్రి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఉద్యోగాలలో అభివృద్ధిలో కల్పించే విధంగా ఎన్నికలలో బీసీలకు న్యాయం జరిగే విధంగా ప్రయత్నం చేస్తుంటే బిజెపి టిఆర్ఎస్ పార్టీలు బీసీలపై చిత్తశుద్ధి లేకుండా అడ్డుపడుతున్నాయని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా అన్ని కార్యక్రమాలను విజయవంతంగా చేపడుతూ రాష్ట్రంలోని నిరుపేదల పక్షాన పనిచేస్తూ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తుంటే బిజెపి టిఆర్ఎస్ పార్టీలు అనుక్షణం అభివృద్ధి కార్యక్రమాలకు అడ్డుపడుతూ రాష్ట్ర ప్రజలకు అన్యాయం చేస్తున్నారని బీసీలపై చిత్త శుద్ధి ఉంటే 42 శాతం రిజర్వేషన్లకు అడ్డుపడరని రాష్ట్రంలోని పేద ప్రజల అభివృద్ధికి అడ్డుపడితే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదని ఆయన అన్నారు అనంతరం గూడూరు మాజీ సర్పంచ్ ఎన్ రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుక్షణం రాష్ట్ర కోసం అనేక పథకాలను అమలు చేస్తూ పేద ప్రజల అభివృద్ధికి తోడ్పడుతుంటే బిజెపి టిఆర్ఎస్ పార్టీలు అభివృద్ధికి అడ్డుపడుతున్నాయని రాష్ట్ర ప్రజలు వారికి బుద్ధి చెప్తారని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు యాకుబ్ పాషా, అమరేందర్ రెడ్డి, కన్నబోయిన వెంకన్న,విష్ణు భవాని, బాలు, అశోక్, శివ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యేలు



నర్సంపేట అక్టోబర్ 10 మేజర్ న్యూస్ సూర్య : వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తల్లి కాంతమ్మ గత కొన్ని రోజులు క్రితం అనారోగ్యంతో మరణించిన తెలిసిందే దొంతి కాంతమ్మ చిత్రపటానికి హనుమకొండలోని దొంతి మాధవరెడ్డి స్వగృహంలో పూలమాలవేసి నివాళు లు అర్పించి తమ ప్రగాఢ సానుభూతి తెలియచేసిన జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి, మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి,నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి ,పాలకుర్తి ఎమ్మెల్యే యశ్విని రెడ్డి,వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ,కూడా చైర్మన్ వెంకట్రాంరెడ్డి నివాళులు అర్పించారు.

# రిజర్వేషన్‌లను అడ్డుకుంటున్న అగ్రవర్ణ బీసీ వ్యతిరేకులు



జనగామ టౌన్ అక్టోబర్ 10 మేజర్ న్యూస్ సూర్య జనగామ జిల్లా కేంద్రంలో ఆర్‌బి గెస్ట్ వద్ద జనగామ పట్టణ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జాయ మల్లేష్ కురుమ ఆధ్వర్యంలో హౌస్ వద్ద బీసీ నాయకులు అందరూ కలిసి హైకోర్టులో బీసీ రిజర్వేషన్లు అడ్డుకున్నందుకు అన్ని బీసీ కుల సంఘాల నాయకులు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిదిగా జనగామ జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు దూడల సిద్దయ్య గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని అసెంబ్లీలో అన్ని పార్టీల ఎమ్మెల్యే లు ఏకగ్రీవంగా తీర్మానం చేసి గవర్నర్ కు పంపగా అట్టి బిల్లును 6 నెలలుగా తిరస్కరించనందున ప్రభుత్వం ఆమోదించినట్టుగా భావించి బీసీలకు 42 శాతం స్థానిక సంస్థల ఎన్నికల్లో కల్పిస్తూ రాష్ట్రంలోని అన్ని జిల్లా పరిషత్ లకు మండల పరిషత్ లకు సర్పంచ్ లకు రిజర్వేషన్లు ప్రకటించి ఎన్నికల సంఘానికి ఎన్నికలు నిర్వహించాలని కోరగా ఎన్నికల సంఘం సెప్టెంబర్ 29 న షెడ్యూల్ విడుదల చేయడం జరిగింది ఇట్టి రిజర్వేషన్ ను వ్యతిరేకిస్తూ న్యాయస్థానంలో అగ్ర కుల సంఘాల తరుపున కేసు వేయడం వలన అక్టోబర్ 8 వరకు ఎన్నికల ప్రక్రియను నిలుపుదల చేయాలని న్యాయస్థానం కట్టుబడి 8వ తారీకు నా న్యాయస్థానం ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయనందున 9వ తేదీన ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేస్తూ నామినేషన్ల ప్రక్రియ ను ప్రారంభించడం జరిగింది. నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం అయిన తర్వాత న్యాయస్థానం నాలుగు వారాలు ఎన్నికలను వాయిదా వేస్తూ స్టే ఇచ్చినందున ఈ పరిణామంకు కారణం అగ్ర వర్ణ బీసీ వ్యతిరేకుల కుట్ర వల్లనే బీసీల 42 శాతం రిజర్వేషన్లు దక్కకుంట చేసిన భవిషత్‌లో బీసీలంతా ఏకమై వారికి తగిన గుణపాఠం చెప్పాల్సిఉంది అన్ని రాజకీయ పార్టీలలోని బీసీలంత ఒక్క తాటిపై వచ్చి పోరాటం చేయాలని 42శాతం బీసీ రిజర్వేషన్లు వ్యతిరేకించే ఏ రాజకీయ పార్టీకైన భవిషత్ లో జరగబోయే ఏ ఎన్నికలోనైనా తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు బీసీ రిజర్వేషన్లు హై కోర్టులో పిటిషన్లు వేసి మా రావాల్సిన రిజర్వేషన్లు అడ్డుకుంటున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా ఆర్‌టిఐ మెంబర్ చిలువేరు అభి గౌడ్ తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి చింతకింది మల్లేష్ జనగామ జిల్లా బీసీ సంఘం ప్రధాన కార్యదర్శి ఎదునూరి రవీందర్ కడరీ ప్రవీణ్ గుజ్జుల మధు సలేంద్రి శ్రీనివాస్ యాదవ్ గుండెటీ రామచందర్ గౌడ్ బండ ప్రభాకర్ మాటే మల్లేశం కురకుల నాగరాజు పులిగిల్ల శివ బత్తిని అశోక్ గౌడ్ సింగారి ప్రశాంత్ యాదవ్ సంబరాజు ఆనందం దేవునిపల్లి నారాయణ కొలుపుల మధు దడిగే గట్టయ్య నామాల బిక్షపతి గౌడ్ కూకట్ల బాలయ్య దుబ్బాక రాజు కొంపల్లి రాజేష్ పాల్గొన్నారు.



## కాంగ్రెస్ బాకీ కార్డు కార్యక్రమంలో పాల్గొన్న లేతాకుల సంజీవరెడ్డి



ఆత్మకూరు అక్టోబరు 10, మేజర్ న్యూస్ (సూర్య): పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశానుసారం శుక్రవారం ఆత్మకూరు మండలంలోని అన్ని గ్రామాలలో కాంగ్రెస్ బాకీ కార్డు ఇంటింటికి అందజేసే కార్యక్రమం జరిగింది. అందులో భాగంగా పెద్దాపూర్, అక్కంపేట, గ్రామాల్లో జరిగే కార్యక్రమానికి ఆత్మకూరు మండల బారాస పార్టీ అధ్యక్షుడు లేతాకుల సంజీవరెడ్డి హాజరై మాట్లాడుతూ మేము మీకు ఇచ్చే కాంగ్రెస్ బాకీ కార్డు లో ఉన్న ప్రతీ నయాపైసాతో సహా మీకు రావాలని, హామీ ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ నాయకులను నిలదీసి అడగాలని పిలుపునిచ్చారు. మండల ప్రధాన కార్యదర్శి బొల్లోజు కుమారస్వామి మాట్లాడుతూ బిసి 42శాతం రిజర్వేషన్ కల్పిస్తామని కామారెడ్డి డిక్లరేషన్లో హామీ ఇచ్చి మన రాష్ట్ర పరిధిలో కాదని తెలిసి కూడా జి ఓ.నెంబర్ 9 ను తీసి బి సి.లను మోసం చేసారని, 56 సార్లు డిల్లీ పోయిన రేవంత్ రెడ్డి 57వ సారి పోయి రాహుల్ గాంధీ తో పార్లమెంట్ లో బిల్లు పెట్టించే విదంగా ఒత్తిడి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల సమన్వయ కమిటీ సభ్యులు కాంతాల కేశవరెడ్డి, బొళ్లబోయిన రవియాదవ్, సావురే రాజేశ్వరరావు మండల యూత్ అధ్యక్షుడు బత్తిని వంశీ గౌడ్ ఆయా గ్రామాల అధ్యక్ష,కార్యదర్శిలు,మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## రెండు వేర్వేరు కేసులలో ఇద్దరు అరెస్ట్



కేసముద్రం,అక్టోబర్ 10: రెండు వేర్వేరు కేసులలో ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్సై క్రాంతి కిరణ్ తెలిపారు. శుక్రవారం ఎస్సై క్రాంతి కిరణ్ తెలిపిన వివరాల ప్రకారం...గూడూరు మండలం పడమటి తండాకు చెందిన తేజావత్ లైలా ను గత నాలుగు సంవత్సరాల క్రితం కేసముద్రం మండల కేంద్రంలోని గిర్ని తండాకు చెందిన భూనోత్ వినోద్ తో వివాహం జరిపించగా, గత కొన్ని రోజులుగా బానోత్ వినోద్,అతని తల్లి కమిలి ,వినోద్ తాత రామకోటి లు రూ. 5 లక్షలు అదనపు కట్నం కావాలని లైలాను వేదించడంతో వేధింపులు తట్టుకోలేక లైలా సెప్టెంబర్ 13న ఎలుకల మందు తాగి చికిత్స పొందుతూ 19వ తేదీన మృతి చెందిన కేసులో వినోద్ ను మహబూబాబాద్ డీఎస్పీ తిరుపతి రావు కోర్టులో హాజరుపరచగా, న్యాయమూర్తి ఉత్తర్వుల మేరకు వినోద్ ను రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. దీంతోపాటు కోరుకొండ పల్లి గ్రామంలో కాలిబాట గురించి జరిగిన వివాదంలో ఇద్దరు వ్యక్తులను కొట్టి గాయపరిచిన కేసులో అదే గ్రామానికి చెందిన దాసరి కొమరుమల్లును శుక్రవారం అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్ఐ క్రాంతి కిరణ్ తెలిపారు.

## కరాటేలో బంగారు పతకం సాధించిన విజేతలను అభినందించిన ఎంపీ



కాజీపేట అక్టోబర్ 10 మేజర్ న్యూస్ (సూర్య) హనుమకొండ మైనారిటీ గురుకులంలో ఇంటర్ విద్యను అభ్యసిస్తున్న మొహమ్మద్ ఆసియా మరియు కొత్త వాడ లోని గోల్డెన్ కిడ్స్ ఉన్నత పాఠశాలలో అభ్యసిస్తున్న మహమ్మద్ ఇర్ఫాన్ లో తమిళనాడు రాష్ట్రం చెన్నైలోని వరల్డ్ కరాటే మాస్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ లో ఘన విజయం సాధించారు. విషయం తెలుసుకున్న వరంగల్ పార్లమెంటు సభ్యురాలు కడియం కావ్య కనకదుర్గ కాలనీలో ఎంపీ కార్యాలయంలో అత్యుత్తమ ప్రతిభ ప్రదర్శించి గిన్నిస్ వరల్డ్ రికార్డులో బంగారు పతకం సాధించిన విద్యార్థులను ఎంపీ ప్రత్యేకంగా అభినందించి ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ, మన ప్రాంతానికి చెందిన విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చాటడం గర్వకారణం అని ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. విద్యార్థుల కృషి, పట్టుదల, శిక్షకుల మార్గదర్శకత వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. క్రీడలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ పెంచుతాయని, భవిష్యత్తులో ఇలాంటి మరెన్నో అవార్డులు సాధించాలని ఆకాంక్షించారు. ప్రతిభావంతులైన విద్యార్థులను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని ఎంపీ సూచించారు.

## కరెన్సీ నోట్లతో ముస్తాబైన వినాయకుడు



కాజీపేట అక్టోబర్ 10 మేజర్ న్యూస్ (సూర్య) : హన్మకొండ జిల్లా కాజీపేట మండలం 63వ డివిజన్లో గల శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో సంకటహర చతుర్దశి సందర్భంగా గణపతి హోమం, ఘనమైన పూజా కార్యక్రమాలు నిర్వహించడమైనది. ఈ సందర్భంగా భక్తులు కరెన్సీ నోట్లతో ఏకదంతుడిని అలంకరించి విశేష పూజ అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలతో అన్నదాన కార్యక్రమం నిర్వహి ంచడం జరిగింది.